




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 42 | ది. 14-5-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 42 | Date : 14-5-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


## పొదుపు మంత్రంతోనే ఆర్థిక స్థిరత్వం

# ప్రధాని సూచనలు పాటిద్దాం

- యుద్ధ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించాలి
- స్వదేశీ పర్యాటకం - వర్క్ ఫ్రమ్ హోమ్‌కే ప్రాధాన్యత
- రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణపై రెండ్రోజుల్లో విధాన ప్రకటన
- ఆటోపైలట్ మోడ్‌లో పరిశ్రమలకు అనుమతులు
- వైద్య రంగంలో అద్భుత అవకాశాలు-యువత అందిపుచ్చుకోవాలి
- బైసర్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,మే 13 (వార్తాప్రభ) :** పశ్చిమ ఆసియా యుద్ధ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన 8 అంశాలను పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా ఓ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు పౌరులు కూడా బాధ్యతగా ఉండి తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని, దీని వల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందన్నారు. 'వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది రియాలిటీ. ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తుంది. దీనిని ప్రోత్సహించాలి. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానాన్ని అమలు చేసే పరిస్థితులు వస్తాయి. దేశం మొత్తం దుబారాను తగ్గించాలి. పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లటం అందరికీ చాలా పెద్ద ఫ్యాషన్‌గా మారింది. కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా నిలవాలి. సెక్యూరిటీని కూడా కుదించుకోవాలి. విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలన్న ప్రధాని సూచనలను పాటిద్దాం. బంగారం కొనడాన్ని కూడా తగ్గించాలని ప్రధాని చెప్పారు. దీనిపైనా ప్రజలు ఆలోచన చేయాలి. మన దేశంలో, రాష్ట్రంలోనూ మంచి పర్యాటక ప్రాంతాలున్నాయి. ప్రజలు విదేశాలకు వెళ్లడం కంటే స్వదేశంలో పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలి. సెలవు వస్తే విదేశాలకు వెళ్తున్నారు. అంతకంటే మంచి ప్రదేశాలు మన దేశంలో ఉన్నాయి. మన రాష్ట్రంలో అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు ఉన్నాయి. గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుంది. నాదేశం-నా బాధ్యత అనే ఆలోచన ప్రజలంతా చేయాలి'. అని సీఎం సూచించారు.




**విద్య, వైద్యంలో తిరుగులేని స్థానం..** పరిశ్రమలకు, సంస్థల ఏర్పాటుకు అనుమతులన్నీ ఆటోపైలట్ మోడ్‌లో ఇచ్చే బాధ్యత తమదని, నిర్మాణాలు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించే బాధ్యత పారిశ్రామిక వేత్తలదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విద్య, వైద్యంలో ఆంధ్రప్రదేశ్ తిరుగులేని స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోని ప్రతీ ముగ్గురు డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిలో ఒకరు అమరావతి నుంచే తయారుకావాలన్నారు. అమరావతిలోని నిడమర్రులో బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ శంకుస్థాపన అనంతరం ప్రసంగించారు.

**వచ్చే ఏడాది ఇదే రోజున ప్రారంభం కావాలి..** సంస్థలకు శంకుస్థాపనలతో పాటు వేగంగానూ ప్రారంభోత్సవాలు కావాలి. 2027లో ఇదే రోజున అమరావతిలో కిమ్స్ ఆస్పత్రి ప్రారంభం కావాలి. ప్రజలకు సేవ చేసేందుకు భాస్కరరావు కిమ్స్ ఏర్పాటు చేశారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఆస్పత్రి ఇప్పుడు విస్తరించి 30 వేల కోట్ల ఆస్తిగా మారింది. ఎంట్రప్రెన్యూర్‌గా మారితేనే దేశానికి, రాష్ట్రానికి సంపద సృష్టికి అవకాశం ఉంటుంది. అమరావతి అభివృద్ధి కావాలంటే చాలా మంది పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి. గతంలో హైదరాబాద్‌లో చాలా తక్కువ ఆస్పత్రులు హోటళ్లు మాత్రమే ఉండేవి. సీఐఐ సదస్సులు పెట్టేందుకు కనీసం కన్వెన్షన్ సెంటర్లు కూడా ఉండేవి కావు. నాడు తీసుకున్న అభివృద్ధి చర్యలతో ఇప్పుడు దేశానికే మెడికల్ హబ్‌గా హైదరాబాద్ తయారైంది.

**యువతకు లక్ష ఉద్యోగాల కల్పన..** 'అమరావతి అభివృద్ధిలో భాగస్వామి అయ్యేందుకు ముందుకొచ్చిన బైసర్‌ను, కిమ్స్ ఎండీ డాక్టర్ భాస్కర్‌రావును అభినందిస్తున్నాను. విద్య, వైద్యంలో తిరుగులేని స్థాయిలో ఉండేలా 25 కిమ్స్ ఏర్పాటువుతోంది. మెడికల్ కాలేజీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి లక్ష మందికి నైపుణ్యం అందించేలా సంస్థ ఎదగనుంది. 500 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతోంది. 250 మెడికల్ సీట్లు, 1,000 నాన్ మెడికల్ సీట్లు, మరో 1,000 మంది ట్రైనీలు తయారుకావాలి. డెంటల్, ఫిజియో థెరపీ వంటి సుమారు 5,000 మందిని నియమించుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వైద్యులతో పాటు నర్సులు, పారామెడికల్ సిబ్బంది టెక్నీషియన్లు చాలా అవసరం ఉంది. డాక్టర్లు కూడా ఏఐ నేర్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది'.

## సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణపై యాక్షన్ ప్లాన్

- గోల్డెన్ అవర్ ఫండ్ రికవరీపై దృష్టి
- మ్యూల్ అకౌంట్ హంటర్ ఏఐ లాంటి టూల్స్ వినియోగం
- ఆధార్ సహా బయోమెట్రిక్స్ ద్వారా సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు
- సైబర్ మోసాలపై ప్రజల్లో నిరంతర అవగాహన కల్పించాలి
- సైబర్ నేరాల్లో తక్షణ స్పందన- నియంత్రణా వ్యవస్థపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, మే 13 (వార్తాప్రభ) :** సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నేరాల ద్వారా బాధితుల సొమ్మును రాబట్టేందుకు గోల్డెన్ అవర్ ఫండ్ రికవరీ టెక్నాలజీలపై దృష్టి పెట్టాలని పోలీసు అధికారులు, బ్యాంకింగ్ అధికారులకు సూచనలు ఇచ్చారు. సచివాలయంలో బుధవారం సైబర్ నేరాల్లో తక్షణ స్పందన- ఏపీలో నియంత్రణా వ్యవస్థలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఆర్థిక నేరాలకు పాల్పడే సైబర్ నేరగాళ్లు ఇతరుల బ్యాంక్ ఖాతాలను వినియోగించకుండా చేపట్టే చర్యలు, గోల్డెన్ అవర్ ఫండ్ రికవరీ, ఏపీ సైబర్ పాలసీ తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. ఏపీలో సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు జరగకుండా బ్యాంకులు తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై రిజర్వు బ్యాంకును సంప్రదించాలని సీఎం సూచించారు. ఆర్థిక, సైబర్ నేరాల్లో ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్స్ పెద్ద ఎత్తున జరుగుతున్నాయనే అంశంపై సీఎం కొన్ని సూచనలు చేశారు. ఆధార్ ఆథంటికేషన్, కేవైసీ లాంటివి లేకుండా షెల్ కంపెనీలను కొందరు ప్రారంభిస్తున్నారని... ఇలాంటి ఘటనలపై అధ్యయనం చేయాలన్నారు. బ్యాంకర్లు, పోలీసు విభాగం, ఏపీటీఎస్, ఆర్థిక శాఖలు సమన్వయంతో ఆన్ లైన్ ఆర్థిక మోసాల విషయంలో ఓ నియామవళిని సిద్ధం చేయాలని సీఎం నిర్దేశించారు. అనుమానిత మ్యూల్ బ్యాంకు ఖాతాలను ఫ్లాగ్ చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ సైబర్, ఆర్థిక నేరాల్లో ఖాతాదారుల ప్రయోజనాలు రక్షించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

**సైబర్ ఫ్రాడ్స్ నుంచి రక్షణకు టెక్నాలజీ టూల్స్..** యూపీఐ పేమెంట్స్ ద్వారా మిలియన్ల సంఖ్యలో ఆర్థిక లావాదేవీలు క్షణాల్లో జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో గోల్డెన్ అవర్ ఫండ్ రికవరీ అంశంపై మరింతగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అంశంపై మరిన్ని సాంకేతికపరమైన నూతన ఆవిష్కరణలు రావాల్సి ఉందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సైబర్ నేరాల నియంత్రణలో ఏపీటీఎస్ ముఖ్య భూమిక పోషించాలని... జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో టెక్నాలజీలను అధ్యయనం చేయాలని సూచించారు. అన్ని బ్యాంకులు వారాంతాల్లో పెద్ద మొత్తంలో జరిగే ఆర్థిక లావాదేవీలపై దృష్టి పెట్టాలన్నారు. కొన్ని నిబంధనల్ని మార్చుకునే విషయంలో రిజర్వు బ్యాంకును సంప్రదించాలని అన్నారు. రిజర్వు బ్యాంకు తీసుకువచ్చిన మ్యూల్ ఆకౌంట్ హంటర్ ఏఐ లాంటి టూల్స్ ను నకిలీ ఖాతాలను గుర్తించేందుకు వినియోగించాలన్నారు. హర్యాణా, మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఉత్తమ విధానాల్ని అధ్యయనం చేసి ఓ నిర్దుష్టమైన కార్యాచరణ సిద్ధంచేయాలన్నారు.

## ఇప్పుడు ఆ బ్రాండ్లన్నీ ఏపీ నుంచే: మంత్రి నారా లోకేష్




**అమరావతి, మే 13 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో తయారీ రంగం దూసుకెళుతోందని, 'మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనేది ఇప్పుడు నాణ్యతకు, నమ్మకానికి చిహ్నంగా మారుతోందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని తయారీ రంగం పురోగతిని వివరిస్తూ ఆయన బుధవారం సోషల్ మీడియాలో ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. దీనికి సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను కూడా పంచుకున్నారు. "మొబైల్ ఫోన్లు, స్క్రీన్ల నుంచి మొదలుకొని ఏసీలు, బైక్‌లు, కార్ల వరకు.. భారతీయులు విశ్వసించే ఎన్నో బ్రాండ్లు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో తయారవుతున్నాయి" అని లోకేష్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, పనుల వేగవంతమైన అమలు, బలమైన తయారీ వ్యవస్థ వల్లే ఇది సాధ్యమైందని వివరించారు. "మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనేది వేగంగా నాణ్యతకు, నమ్మకానికి ప్రతీకగా నిలుస్తోంది.

## పశ్చిమ గోదావరిలో కలుషిత ఆహారం తిని 11 మంది అస్వస్థత

- కొందరి పరిస్థితి విషమం.. భీమవరం ఆసుపత్రుల్లో చికిత్స
- బాధితులను పరామర్శించిన కలెక్టర్ చదలవాడ నాగరాణి.. నిరంతర పర్యవేక్షణకు ఆదేశాలు

**భీమవరం,మే 13 (వార్తాప్రభ) :** పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గ పరిధిలోని గణపవరం మండలం పిప్పర గ్రామంలో కలుషితమైన మైదా పిండితో తయారు చేసిన బజ్జీలు తిని 11 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, బజ్జీలు తయారీలో ఉపయోగించిన మైదా పిండి ఆక్వా ఫారంల కార్మికుల షెడ్లలో దాదాపు ఏడాది కాలంగా నిల్వ ఉండి ఫంగస్ పట్టినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఆహారాన్ని ఇంట్లో తయారు చేసి కుటుంబ సభ్యులు, పొరుగువారు కలిసి తిన్నట్లు అధికారులు తెలిపారు. ఇది వ్యాపార పరమైన ఆహార విక్రయం కాదని స్పష్టం చేశారు. అస్వస్థతకు గురైన వారిలో ఐదుగురు ఇంపీరియల్ హాస్పిటల్, మరో ఐదుగురు భీమవరం హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా, రెండేళ్ల బాలుడు వర్మ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. బాధితుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బృందాలు ఆసుపత్రుల్లోనే ఉండి బాధితుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. ఆహారం తయారు చేసిన వ్యక్తి కూడా అదే ఆహారం తిని అస్వస్థతకు గురైనట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆసుపత్రులకు వెళ్లి బాధితులను పరామర్శించారు.

## పిఠాపురం టెన్త్ టాపర్లకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భరోసా

- ప్రభుత్వ పాఠశాలల్లో 580పైగా మార్కులు వచ్చిన విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్య
- నియోజకవర్గవ్యాప్తంగా 31 మంది గుర్తింపు
- విద్యార్థుల ఆసక్తికి తగిన విధంగా కోర్సుల ఎంపిక
- ఉప ముఖ్యమంత్రి చొరవతో ముందుకు వచ్చిన విద్యా సంస్థలు




**పిఠాపురం, మే 13 (వార్తాప్రభ) :** పిఠాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రోల్ మోడల్ గా తీర్చిదిద్దే క్రమంలో ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నాయి. ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గం పరిధిలో విద్యార్థులకు ఆయన వరాలు కురిపిస్తున్నారు. ఇప్పటికే తల్లిదండ్రులు లేని భగవంతుని పిల్లలకు నెలనెలా తన జీతాన్ని రూ. 5,000 చొప్పున నెలవారీ సాయం కింద అందిస్తున్న పవన్ కళ్యాణ్ , ఇప్పుడు 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వారి అభిరుచికి అనుగుణంగా ఉచితంగా ఉన్నత విద్యాభ్యాసం చేసే వెసులుబాటు కల్పిస్తున్నారు. పవన్ కళ్యాణ్ నుంచి రూ. 5 వేల సాయం అందుకుంటున్న వారిలో ఏడుగురు విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించారు. వీరితోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 31 మంది 580 మార్కును దాటారు. ఈ విద్యార్థులలో 598 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలిచిన ఒక విద్యార్థి కూడా ఉన్నారు. వీరందరి ప్రతిభకు తనవంతు ప్రోత్సాహకంగా పై చదువులకు సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ మేరకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, వారి ఆసక్తికి అనుగుణంగా కోర్సులు, కళాశాలలు ఎంపిక చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఆయా కళాశాలల యాజమాన్యాలతో సంప్రదింపులు జరిపి ఆ 31 మందికి ఉచిత విద్య ఏర్పాటు చేశారు. తన నిర్ణయాన్ని గౌరవించి, అడిగిన వెంటనే పిఠాపురం విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన విద్యాసంస్థలకు పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని... ఉత్తమంగా రాణించాలని విద్యార్థులకు శుభాశీస్సులు అందించారు.






## చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు నిర్వహిస్తాం -మంత్రి నారాయణ

- చరిత్రలో తొలిసారి కిసాన్ సెజ్ వేదికగా నెల్లూరు జిల్లాలో మహానాడు.
- మహానాడు విజయవంతానికి పక్కా ప్లాన్తో వ్యూహ రచన
- కమిటీలకు దిశానిర్దేశం చేసిన అగ్రనేతలు



**నెల్లూరు,మే 13 (వార్తాప్రభ) :** ఈనెల 27, 28, 29 తేదీల్లో నెల్లూరు జిల్లాలో నిర్వహించనున్న టీడీపీ పండుగ మహానాడు కు ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. మహానాడు నిర్వహించనున్న కిసాన్ సెజ్ ప్రాంగణంలో రాష్ట్రపార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్,మంత్రులు అగ్రనేతలు కమిటీల కన్వీనర్ లు,కో కన్వీనర్ లు,సభ్యులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానంతరం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రిడాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రతి ఏటా నిర్వహించే మహానాడును చరిత్రలో తొలిసారిగా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నెల్లూరు జిల్లాలోని కిసాన్ సెజ్‌ను మహానాడు వేదికగా నిర్ణయించడం జిల్లాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. బుధవారం ఉదయం జరిగిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర పార్టీ తాజా, మాజీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , అచ్చెన్నాయుడు సమక్షంలో మహానాడు నిర్వహణకు సంబంధించిన అన్ని కమిటీల కన్వీనర్లకు, కో-కన్వీనర్లకు,సభ్యులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారని వెల్లడించారు. ఈ మహానాడును టీడీపీ చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని. కార్యకర్తల్లో ఉత్సాహం నింపేలా, ఎక్కడా చిన్న లోటుపాట్లు లేకుండా పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామన్నారు. అందరినీ సమన్వయపరుచుకొని మహానాడును విజయవంతం చేస్తామన్నారు. అంతకుముందు ఆయన సహచర మంత్రులతో కలిసిమహానాడుకు యుద్ధప్రాతిపదికన సాగుతున్న ఏర్పాట్లను,పరిశీలించారు. సన్నాహక సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ,కిలారి రాజేష్,జిల్లా పార్టీ అధ్యక్షులు బీదా రవిచంద్ర,మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి,ఎన్ఎండీ ఫరూక్,బీసీ జనార్దన్ రెడ్డి,నిమ్మల రామానాయుడు,అనగాని సత్యప్రసాద్,,మండపల్లి రాంప్రసాద్ రెడ్డి,కొల్లు రవీంద్ర,వాసంశెట్టి సుభాష్,అనిత,,మంతెన సత్యనారాయణ రాజు. మాజీ మంత్రి తాళ్ళపాక రమేష్ రెడ్డి,ఎమ్మెల్యేలు,ఎంఎల్సీలు,మహానాడు కమిటీల కన్వీనర్లు, కోకన్వీనర్లు,సభ్యులు పాల్గొన్నారు.

**మహానాడుపై జిల్లా ప్రతినిధుల కీలక భేటీ..** కిసాన్ సెజ్ లో మహానాడు సన్నాహక సమావేశం అనంతరం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అధ్యక్షతన ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజాప్రతినిధులు ,మంత్రులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జన సమీకరణ, వసతి, రవాణా, ట్రాఫిక్, తాగునీరు, పారిశుధ్యం తదితర అంశాలపై ప్రత్యేకంగాచర్చించారు. మహానాడుకు హాజరయ్యే ప్రతిఒక్కరికీ ఎలాంటి లోటు లేకుండా ఆత్మీయ ఆతిథ్యం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, డాక్టర్ పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కావ్యా కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, పాశం సునీల్ కుమార్, కురుగొండ్ల రామకృష్ణ, ఇంటూరి నాగేశ్వరరావు, పులివర్తి నాని ,రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనంత బాబు బెయిల్ రద్దు హర్షణీయం



**కాకినాడ, మే 13 (వార్తాప్రభ) :** డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడు అనంత బాబుకు మంజూరైన రెగ్యులర్ బెయిల్ ను రాజమండ్రి జిల్లా స్పెషల్ కోర్టు రద్దు చేయడం న్యాయ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసాన్ని పెంచే పరిణామమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిట్టా వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు సాక్షులను విచారించేందుకు కోర్టు ప్రత్యేక షెడ్యూల్ విడుదల చేయడం కేసు విచారణ వేగవంతం అవుతున్న సంకేతమని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే దిశగా ఇది కీలకమైన ముందడుగు అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిజాలు వెలుగులోకి రావాలంటే విచారణ నిర్భయంగా, పారదర్శకంగా జరగాలి. సాక్షులపై ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా కోర్టు పర్యవేక్షణలో విచారణ కొనసాగడం అత్యంత అవసరం. బెయిల్ రద్దు చేయడం ద్వారా న్యాయస్థానం కేసు తీవ్రతను గుర్తించినట్లు స్పష్టమవుతోందని అన్నారు. కేసులో ప్రతి సాక్షిని సమగ్రంగా విచారించి, దోషులకు కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించి, న్యాయం జరిగే వరకు ప్రజాసంఘాలు, ఉద్యమ శక్తులు అప్రమత్తంగా ఉంటాయని తెలిపారు.

# ఎన్రోల్మెంట్ పెంచాలి యం.ఇ.వో విజయ కుమార్.



**పోడూరు, మే 13 (వార్తాప్రభ) :** వచ్చే విద్యా సంవత్సరంలో ఎక్కువమంది విద్యార్థులు చేరే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి జి.విజయ కుమార్ అన్నారు. గుమ్మలూరు జెడ్.పి.హైస్కూల్ నందు బుధవారం క్లస్టర్ హెచ్.యం., కె.బి.విజయలక్ష్మి అధ్యక్షతన ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనకు ముఖ్య అతిధిగా హాజరైన యం.యి.ఓ – 1 జి. విజయ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, రాబోవు విద్యా సంవత్సరానికి నూతన విద్యార్థుల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని, గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచుటకు ప్రతీ ఉపాధ్యాయుడూ కృషి చేయాలని, కర్మయోగి ఆన్లైన్ కోర్సులను పూర్తి చేయాలని, నూతన పాఠ్య పుస్తకాల బోధనపై త్వరలో నిర్వహించబోవు శిక్షణకు ఉపాధ్యాయులందరూ తప్పక హాజరవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్.యం. కె. రామ్మోహన్, పలు పాఠశాలల హెడ్మాస్టర్లు, గుమ్మలూరు సి.ఆర్.యం.టి పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద వైభవంగా జరుగుతున్న హనుమజ్జయంతి ఉత్సవాలు



**హనుమాన్ జంక్షన్, మే 13 (వార్తాప్రభ) :** దశాబ్దాల చరిత్ర కల్గిన హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్ లో ఉన్న ఏపూరు, నూజివీడు రైల్వే ఫ్లైఓవర్ వద్ద వేంచేసియున్న శ్రీ సీతారామ దాసాంజనేయస్వామివారి ఆలయ సన్నిధిలో శ్రీ పల్నాటి సత్యనారాయణ, చోడె వెంకయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 76వ హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల రెండవ రోజు బుధవారం ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 7 గం.ల వరకు శ్రీవెంకటేశ్వర భక్త బృంధం రెడ్డిఈశ్వర్ కుమార్ చే హరేరామ హరేరామ రామ రామ హరే హరే హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అనుఏకనామము. ఉదయం 9 గం.ల నుండి శ్రీ స్వామివారి గ్రామ సేవ అనగా ఊరేగింపు కార్యక్రమము సీతారామపురం, ఏపూరు, బాపులపాడు, రైల్వే స్టేషన్ మరియు హనుమాన్ జంక్షన్ నందు మరియు సాయంత్రం 7గం.ల నుండి భజన కార్యక్రమములు ఘనంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పెరికీడు వంతెన వద్ద భక్తాంజనేయ ఆలయం వద్ద వైభవంగా జరిగిన హనుమజ్జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్, మే 13 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం పెరికీడు వంతెన: గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో తవ్వా పూర్ణ చంద్రారావు ఆధ్వర్యంలో హనుమాన్జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి పూజలు, హోమం చేశారు. సుమారు 1200 మంది భక్తులకి అన్నసంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఆర్య వైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ హాజరయ్యారు.

# సంపద సృష్టి మొదలయ్యింది



**విస్సన్నపేట, మే 13 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సంపద సృష్టి కార్యక్రమంలో భాగంగా తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట గణ వ్యర్థముల నిర్వహణ ప్లాస్టిక్ మేనేజ్మెంట్ సంబంధిత మిషన్లు దిగుమతి చేసుకున్నట్లు ఎంపీడీవో ప్రత్యేక అధికారి చిన్న రాట్నాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ ఈవో హరికృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాకులపాడు గ్రామంలో అత్యంత వైభవంగా శ్రీ శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

- ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర మంత్రి సవిత, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకటరావు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్
- అతిథులకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు
- హిందూ ధర్మాన్ని, దేవాలయాల పవిత్రతను కాపాడటమే సీఎం చంద్రబాబు లక్ష్యం - మంత్రి సవిత
- కూటమి ప్రభుత్వం అంటేనే బీసీల ప్రభుత్వం - మంత్రి సవిత పునరుద్ఘాటన
- మా నియోజకవర్గం వచ్చిన మంత్రి సవితమ్మ కు కృతజ్ఞతలు : యార్లగడ్డ
- మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి ద్వారా 15,000 మందికి ఉపాధి కల్పనే లక్ష్యం - విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ







**హనుమాన్ జంక్షన్, మే 13 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ బీరప్ప స్వామి దేవస్థాన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి సవిత, ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్‌లకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం నూతనంగా ప్రతిష్ఠించిన బీరప్ప స్వామిని వారు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం, దేవస్థాన కమిటీ పెద్దలను, పుణ్య దంపతులను కలిసి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, గన్నవరం నియోజకవర్గంలోని కాకులపాడు గ్రామంలో తమ కులదైవమైన బీరప్ప స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోరిక మేరకు కుల బాంధవుల కోసం భజన మందిర నిర్మాణానికి టీటీడీ ద్వారా నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. హిందూ ధర్మాన్ని, దేవాలయాల పవిత్రతను కాపాడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్యే కోరిన విధంగా బీసీ హాస్టళ్ల పునరుద్ధరణ పనులు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని, ఈ నియోజకవర్గంలోని హాస్టళ్లను కూడా త్వరలోనే ఆధునీకరించి విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అంటేనే బీసీల ప్రభుత్వమని ఆమె పునరుద్ఘాటించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ, తమ నియోజకవర్గ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపారు. మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి ద్వారా 15,000 మందికి ఉపాధి కల్పించడమే కాకుండా, సీఎస్ఆర్ నిధుల ద్వారా శిక్షణ కేంద్రాలు, హెచ్‌సిఎల్ కంపెనీ సహకారంతో హాస్టళ్లలో ఆర్ఓ ప్లాంట్లు, టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు హాస్టళ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉండటాన్ని గమనించానని, అందుకే మంత్రి సవిత చొరవతో నియోజకవర్గంలోని బీసీ సంక్షేమ హాస్టళ్లను మరింత అభివృద్ధి చేయాలని కోరారు. కాగా ఈ కార్యక్రమానికి ముందు హనుమాన్ జంక్షన్ కూడలిలోని అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ర్యాలీ గా కాకులపాడు గ్రామం చేరుకున్న నేతలకు గ్రామ నాయకులు, కురభ సంఘం నేతలు గజమల తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు తట్టి అర్జునరావు , కురుమ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్ర అప్పన్న, రాష్ట్ర కురుమ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి ప్రసాద్, గుంటూరు జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు మర్రి సత్యనారాయణ, కృష్ణా జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు గౌరా వెంకటేశ్వరరావు, వెస్ట్ గోదావరి కురుమ సంఘం ప్రెసిడెంట్ దన్నే అశోక్, బీరయ్య స్వామి దేవాలయం ప్రెసిడెంట్, కృష్ణా జిల్లా కురుమ సంఘం సెక్రటరీ ఎనికేపల్లి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ పడకల రాజశేఖర్, కాకులపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు చెన్నుబోయిన వీర వెంకట్రావు, జనసేన పార్టీ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్, బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, మూల్పురి సాయి కళ్యాణి, ఆళ్ల గోపాలకృష్ణ, మొవ్వ వేణుగోపాల్, చప్పిడి రమేష్, వేగిరెడ్డి పాపారావు, చలసాని శ్రీనివాసరావు, కొమ్మారెడ్డి రాజేష్, జాస్తి భూపతి, అన్నే చైతన్య, యజ్జువరపు శ్రీనివాసరావు, మున్నంగి శేషగిరిరావు, దన్నే దుర్గారావు, చింతల వెంకట అప్పారావు, చెన్నుబోయిన నాగరాజు, దన్నే మల్లిఖార్జునరావు, యజ్జువరపు రంగారావు, అట్లూరి శ్రీనివాసరావు, కొల్లూరు చంద్రకాంత్ మరియు స్థానిక భక్తులు, కురుమ సంఘం నాయకులు, ఎన్డీయే కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సరీ గ్రోయర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

## –ఐక్యతతో ముందుకు సాగితే నర్సరీ రంగానికి ఉజ్వల భవిష్యత్




**చంద్రగిరి, మే 13 (వార్తాప్రభ) :** నర్సరీ రంగ అభివృద్ధికి పరస్పర సహకారం, సమన్వయం ఎంతో అవసరమని ఆంధ్రప్రదేశ్ నర్సరీ గ్రోయర్స్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర సర్వసభ్య సమావేశం శ్రీనివాస మంగాపురంలో గోపాలం రవీంద్ర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ నర్సరీ గ్రోయర్స్ ఎదుర్కొంటున్న నీటి కొరత, విద్యుత్ సమస్యలు, పెరుగుతున్న ఖర్చులు, మార్కెటింగ్ ఇబ్బందులు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతున్న నర్సరీ రైతులను ఆదుకునేందుకు తగిన సహాయం అందించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. మొక్కల పెంపకం, విక్రయాలను కంపెనీ చట్టాల పరిధిలో మరింత విస్తరించేందుకు అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు. నర్సరీ మొక్కలకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉండటంతో పాటు, ఆర్గానిక్ ఉత్పత్తుల విక్రయాల ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని వివరించారు. సభ్యులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొక్కలు మరియు మనిషికి విడదీయరాని అనుబంధం ఉందని, అరుదైన మరియు ఔషధ గుణాలు కలిగిన మొక్కలను పరిరక్షించి ప్రజలకు తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకురావడం అసోసియేషన్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సంఘ భావనతో సభ్యులు ఒకరికొకరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అసోసియేషన్ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఆకుల చలపతిరావు, ఉపాధ్యక్షురాలిగా శ్రీమతి సరిత (విజయవాడ), ప్రధాన కార్యదర్శిగా నరసింహారెడ్డి (దర్శి), సహాయ కార్యదర్శులుగా చాంతాటి రమేష్ (శ్రీకాకుళం), బండి అన్న రవి (అంగళ్లు), కోశాధికారిగా మన్నే శ్రీనివాసరావు (విజయవాడ), సమన్వయకర్తగా లక్ష్మీనారాయణ (బాపట్ల), ప్రజా సంబంధాల అధికారిగా రాజ్‌కుమార్ (విజయవాడ) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రంగస్వామి (పాణ్యం), కృష్ణమూర్తి (జంగారెడ్డిగూడెం), ఆకివీడు ప్రసాద్, ఆకుల మునిరత్నం (తిరుపతి), వి. ప్రసాద్ (కాకినాడ), ఉమా (గుంటూరు) ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు డాక్టర్ ఎం.ఆర్.ఎన్. వర్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను నర్సరీ అసోసియేషన్ సద్వినియోగం చేసుకుని ప్రజలకు నాణ్యమైన మొక్కలను తక్కువ ధరలకు అందించాలని సూచించారు. సంఘ ఐక్యతే విజయానికి మూలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హరికృష్ణ, కోటేశ్వరరావు, బాలరావి, మునిరత్నం, మునిశేఖర్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగానికి వెన్నుముకగా నర్సులు

## –నర్సుల సేవలకు రోటరీ క్లబ్ ఘన సత్కారం



**గూడూరు, మే 13 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడూరులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నర్సులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సొసైటీ మఠం వీధిలోని రోటరీ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎనిమిది మంది నర్సులను శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నర్సులు విధి నిర్వహణలో అపారమైన ఓర్పు, సహనంతో రోగులకు సేవలందిస్తూ వైద్య రంగానికి వెన్నెముకలా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో శాలువాలు, కేక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నర్సులు సేవలందించి అనేక మంది ప్రాణాలను కాపాడారని ప్రశంసించారు. సీనియర్ రొటేరియన్ దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ నర్సులను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమానికి తాను దాతగా సహకరిస్తానని పేర్కొన్నారు. పి.డి.జి మునిగిరిష్, సీనియర్ రొటేరియన్ నాగేంద్ర ప్రసాద్, గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ లక్ష్మీకాంతం, బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ మౌలాలి తదితరులు నర్సుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ రాంప్రసాద్, రొటేరియన్స్ రవికుమార్, ఎంసీ మల్లయ్య, జీఎస్ రాఘవరెడ్డి, జీజీ నాయుడు, డాక్టర్ రాజేంద్రకుమార్, హరి ప్రసాద్, హనుమంతరావు, బలరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సన్మాన గ్రహీతలు:** ఆర్ఎస్ఆర్ లక్ష్మీకాంతం, కె రత్నకుమారి, వై నిర్మల, కె మార్తాకల్యాణి, జి ప్రియాంక, ఎస్ శ్రావణ సంధ్యారాణి, ఎస్కే పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాదాత మల్లాడి సత్యలింగ నాయకర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే విధంగా కూటమి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ, మే 13 (వార్తాప్రభ) :** విద్యాదాత శ్రీ మల్లాడి సత్యలింగ నాయకర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ ఎం.ఎస్.ఎన్ చార్జెస్ శిథిలావవ్యవస్థకు చేరుకున్న ప్రహరీ గోడ నూతన నిర్మాణానికి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చైర్మన్ కార్తీక్ నాయకర్, నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ సత్యనారాయణ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వేలాది మంది పేద విద్యార్థులకు విద్యను అందించిన మహోన్న వ్యక్తి శ్రీ మల్లాడి సత్యలింగ నాయకర్ అని, ప్రతి పేదవాడు విద్యను అభ్యసించాలని ఆశయంతో ఆనాడు చారిటీస్ సంస్థను ఏర్పాటు చేసి అనేక పేద విద్యార్థులకు విద్యను అందించడం జరిగిందని, గత వైసీపీ ప్రభుత్వంలో ఎం.ఎస్.ఎన్ చార్టీస్ మైదానంను దుర్వాసనతో కూడిన డంపింగ్ యార్డు చెత్తతో మైదానాన్ని పిల్లింగ్ చేసి కార్పొరేషన్ నిధులను దోచుకున్నారని, ఆనాడు విద్యార్థుల ఫిర్యాదు చేయడంతో తాను అడ్డుకోవడం జరిగిందని, నేడు కూటమి ప్రభుత్వంలో మైదానాన్ని గ్రావెల్ తో ఫిల్లింగ్ చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, శిథిలావ్యవస్థకు చేరుకున్న ప్రహరీ గోడ స్థానంలో సుమారు రూ.65 లక్షలతో నూతన ప్రహారాన్ని నిర్మించడం జరుగుతుందని, ఎం.ఎస్.ఎన్ చార్టీస్ అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎన్. చారిటీస్ చైర్మన్ మల్లాడి కార్తీక్ నాయకర్, ఈవో సురేష్, సిటి అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఎం.ఎస్.ఎన్ చారిటీస్ ధర్మకర్త మండల సభ్యులు పిర్ల లక్ష్మీ ప్రసన్న రాంబాబు, అరదాడి దుర్గా శివ, మూగు చిన్ని రాజు, పిల్లారిశెట్టి దుర్గాప్రసాద్, మండపాక దుర్గాప్రసాద్, నులుకుర్తి సాయి, రాళ్లపూడి ప్రకాష్, బూడి ప్రకాష్, తెప్పల రామలింగేశ్వర రావు, సయిద్ ఆలీ, నగరపాలక సంస్థ ఎస్ ఇ పి. వెంకట్రావు, డిఇ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా హనుమాన్ జంక్షన్ శాఖ 26 27 అధ్యక్షురాలిగా శ్రీమతి ఘంటా ఇందిరా దేవి



**హనుమాన్ జంక్షన్, మే 13 (వార్తాప్రభ) :** మానవతా హనుమాన్ జంక్షన్ డైరెక్టర్ల సమావేశము లో 26 27 సంవత్సరానికి మానవతా అధ్యక్షురాలిగా శ్రీమతి ఘంటా ఇందిరా దేవి ని నియమించినట్లు చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు తెలియచేశారు. ఇందిరాదేవి కన్వీనర్ ఘంటా సత్యనారాయణ భార్య ఈమె గత రెండు సంవత్సరములుగా ట్రెజరర్ గా పని చేస్తూ ఈ సంవత్సరం అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా నియమించబడ్డారు. ఈవిడ విశ్రాంత స్కూల్ అసిస్టెంట్ వీరి కుమారుడు, కోడలు కూతురు, అల్లుడు డాక్టర్లుగా అమెరికాలో స్థిరపడ్డారు. మంచి సేవా దృక్పథం కల ఇంద్ర నియమించుటశీ సంతోషకరము. అందరూ అభినందనలు తెలియజేశారు. కార్యదర్శిగా శ్రీ పాగోలు గణేష్ బాబు మరియు ట్రెజరర్ గా ఆశాజ్యోతి వ్యవస్థాపకులు శ్రీ మరీ వెంకటస్వామి, మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా నియమించబడ్డారు.

## వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలి ఆర్డీవో



**తిరువూరు, మే 13 (వార్తాప్రభ) :** తిరువూరు ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ కే కుమార్ ఎంఆర్ఓ కార్యాలయానికి వచ్చిన అర్జీదారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు ఎవరెవరు ఏ పని నిమిత్తం వచ్చారు అడుగు తెలుసుకొని తక్షణమే వారి పనులు ఆలస్యం చేయకుండా పని పూర్తి చేయాలి పారదర్శకంగా పాలన సాగాలి అధికారులు ప్రతిరోజు ఆఫీసులో అందుబాటులో ఉండాలి విధి నిర్వహణలో అలసట వహిస్తే సహించేది లేదని శాఖా పరమైన చర్యలు తప్పవని ఆర్డీవో హెచ్చరించారు

## ఏ పి ఆర్ జె సి 2026 ఫలితాలలో కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రభంజనం....



**కృత్తివెన్ను, మే 13 (వార్తాప్రభ) :** మంగళవారం రాత్రి విడుదలైన ఏపీ ఆర్ జె సి --2026 ఫలితాలలో మా పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు.

**రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలు :** పి. రవళి -- రాష్ట్ర స్థాయి 133 వ ర్యాంక్ ( మార్కులు 120/150 ) బై .పి .సీ ఎం. సాయి శశాంక్ -- రాష్ట్ర స్థాయి 297 వ ర్యాంక్ ( మార్కులు 110/150 ) బై .పి .సి ఎం. యశోద నాగ శ్రావణి -- రాష్ట్ర స్థాయి 424 వ ర్యాంక్ ( మార్కులు 104/150 ) బై .పి .సి కె. ప్రభు విశాల్ -- రాష్ట్ర స్థాయి 452 వ ర్యాంక్ ( మార్కులు 121/150 ) ఎం .పి .సి జె. నాగ కోమలి -- రాష్ట్ర స్థాయి 456వ ర్యాంక్ ( మార్కులు 121/150 ) ఎం .పి .సి కె. సుందర్ సింగ్ -- రాష్ట్ర స్థాయి 575వ ర్యాంక్ ( మార్కులు 117/150 ) ఎం .పి .సి ఎస్. గేయ శ్రీ -- రాష్ట్ర స్థాయి 732వ ర్యాంక్ ( మార్కులు 96/150 ) బై .పి .సి 1000 నుండి 3000 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు : 6 గురు ఇంతటి అత్యద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఇంతటి ఘనవిజయానికి కృషి చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య డైరెక్టర్ ఉ వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. శ్రీనివాసరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## బాధితులకు ఎమ్మెల్యే వివేకానంద్ భరోసా.

**ఆర్థిక సాయం అందజేత.. పాత్రికేయుడు శేషారెడ్డి కి పరామర్శ**



**జగద్గిరిగుట్ట, మే 13, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో పలువురు బాధితులను పరామర్శించి వారికి భరోసా కల్పించారు.

**ప్రమాద బాధితుడి కుటుంబానికి లక్ష రూపాయల సాయం**

జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ కాలనీకి చెందిన గణపతి కుమారుడు అగస్టిన్ నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వివేకానంద్ తక్షణమే స్పందించి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ బాధిత కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందజేసి, మృతుడి కుటుంబానికి తాము ఎప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**అనంతరం...పాత్రికేయుడు శేషారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు శేషారెడ్డి ని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. శేషారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శేషారెడ్డికి సూచించారు. ఈ పరామర్శ మరియు చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, కొలుకుల జైహింద్, డివిజన్ మాజీ అధ్యక్షులు రుద్ర అశోక్, వేణు యాదవ్, పాపిరెడ్డి, సాయిలు యాదవ్, రాయి విగ్నేష్, మైలారం రాజు, సాయి నరసింహ, మల్లేష్ గౌడ్, బాబు గౌడ్, దాసు, మహేందర్, సాయి, విట్టల్ ముదిరాజ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ హాఫీజ్‌పేట్‌లో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు





**శేరిలింగంపల్లి,మే 13 (వార్తాప్రభ):** ఓల్డ్ హాఫీజ్‌పేట్ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, భజనలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా గ్రామస్థులు,యువత సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కైతాపురం శ్రీశైలం మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణకు, యువతలో దేశభక్తి మరియు సేవాభావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. హనుమంతుడి జీవితం యువతకు ఆదర్శమని, అందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినోద్ ముదిరాజ్, జితేందర్ యాదవ్,రాజు మునిగొండ, మహేష్ కుమ్మరి, మనోజ్ యాదవ్, దేవేందర్ తలారి, వినయ్, దిలీప్, నరేష్ కాంబ్లే, హేమంత్ ముదిరాజ్, కుమ్మరి రాజు, మునిగొండ లోకేష్, రాజు కైతపురం తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ యువత సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు,గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రఘునాథ్ యాదవ్ ని సన్మానించిన బి.సి.నేత బేరీ బృందం



**హైదరాబాద్, (వార్తా ప్రభ ప్రతినిధి)** శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ యాదవ్ ను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ బృందం సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రఘునాథ్ యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కావడం, పార్టీ గెలుపు కోసం కృషి చేసిన సందర్భంగా ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. కొండాపూర్ లోని ఆయన కార్యాలయంలో శాలువాతో పూల బోకేతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు అందెల కుమార్ యాదవ్, సెక్రటరీ హరికృష్ణ చారి, శ్రీనివాస్ యాదవ్, శివ యాదవ్, రమేష్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తదితరులు పాల్గొని రఘునాథ యాదవ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన యాదవుల అభివృద్ధికి పాటు పడాలని బేరి రామచంద్ర యాదవ్ కోరారు. మారు మూల గ్రామాల్లో ఉన్న యాదవుల అభివృద్ధి కోసం కృషి చేయాలని, యాదవ కార్పొరేషన్ ద్వారా నిధులు వచ్చేలా చూడాలని, ఆ నిధుల ద్వారా యాదవుల సంక్షేమానికి పాటు పడాలన్నారు.

# కొత్త లేబర్ కోడ్స్...!!

● కార్మికులకు వరమా? భారమా? ● 29 చట్టాలకు బదులు 4 కోడ్స్ ● ఉద్యోగుల్లో ఆశలు... ఆందోళనలు ● కార్మిక సంఘాల అభ్యంతరం







**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 13 (వార్తాప్రభ ప్రతినిధి)**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు నూతన లేబర్ కోడ్స్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. దశాబ్దాలుగా అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను ఒకే చట్రంలోకి తీసుకొస్తూ ప్రభుత్వం వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక సంక్షేమం, పారిశ్రామిక సంబంధాలపై కీలక మార్పులు తీసుకొచ్చింది. అయితే ఈ కోడ్స్ కార్మికులకు ప్రయోజనాలా? లేక సంస్థలకు అనుకూలమైన విధానాలా? అన్న చర్చ కొనసాగుతోంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కోడ్స్‌లో వేతన కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, ఉద్యోగ భద్రత మరియు పని పరిస్థితుల కోడ్ ఉన్నాయి. వీటి ద్వారా దేశవ్యాప్తంగా ఒకే విధమైన కార్మిక విధానాలు అమలవుతాయని ప్రభుత్వం చెబుతోంది. ముఖ్యంగా ప్రతి ఉద్యోగికి కనీస వేతనం, సమయానికి జీతం, అపాయింట్‌మెంట్ లెటర్ వంటి హక్కులు బలపడతాయని అధికారులు పేర్కొంటున్నారు. కొత్త కోడ్స్ ప్రకారం వారానికి గరిష్ట పని గంటలు 48గా నిర్ణయించారు. కంపెనీలు నాలుగు రోజుల పని విధానాన్ని కూడా అమలు చేసే అవకాశం కల్పించారు. ఓవర్‌టైమ్‌కు రెండింతల వేతనం చెల్లించాల్సి ఉంటుంది. గిగ్ వర్కర్లు, ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు కూడా సామాజిక భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకొచ్చారు. దీంతో ఉద్యోగ రంగంలో అసంఘటిత వర్గాలకు కొంత భరోసా లభిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే కార్మిక సంఘాలు మాత్రం ఈ కోడ్స్‌పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా కంపెనీలకు ఉద్యోగులను తొలగించే అధికారం పెరుగుతుందని, కార్మిక సంఘాల ప్రభావం తగ్గిపోతుందని ఆరోపిస్తున్నాయి. రోజుకు 12 గంటల వరకు పని చేసే పరిస్థితులు రావచ్చని, ఉద్యోగులపై ఒత్తిడి పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పిఎఫ్, గ్రాట్యుటీ లెక్కల్లో మార్పుల వల్ల చేతికి వచ్చే జీతం తగ్గే అవకాశం ఉందని కార్మికులు చెబుతున్నారు. పరిశ్రమల యజమానులు మాత్రం ఈ కోడ్స్ వల్ల వ్యవస్థ సరళీకరణ అవుతుందని భావిస్తున్నారు. అనేక చట్టాల స్థానంలో నాలుగు కోడ్స్ రావడంతో అనుమతులు, తనిఖీలు, నిబంధనల అమలు సులభమవుతుందని చెబుతున్నారు. దేశంలో పెట్టుబడులు పెరగడానికి కూడా ఇది దోహదపడుతుందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఈ కోడ్స్ అమలుకు సంబంధించిన నిబంధనలు సిద్ధం చేస్తుండగా, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో దశలవారీ అమలు ప్రక్రియ కొనసాగుతోంది. కార్మికుల హక్కులు కాపాడుతూ పరిశ్రమల అభివృద్ధి సాధించడమే అసలు సవాల్‌గా మారింది.

# బక్రీద్ భద్రతా ఏర్పాట్లు!!

● ప్రార్థనా స్థలాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ● సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ● డ్రోన్, సీసీ కెమెరా పర్యవేక్షణ ● డిజిపి వీడియో కాన్ఫరెన్స్ సూచనలు



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 13 (వార్తాప్రభ ప్రతినిధి)** రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన సూచనల మేరకు ప్రార్థనా స్థలాలు, ఈద్గాలు, మసీదులు, ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు వంటి జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి వాహన రాకపోకలను సజావుగా నిర్వహించాలన్నారు. ఈద్గాల వద్ద పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపులు, అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్‌ను బలోపేతం చేయాలని ఆదేశించారు. ప్రజలకు అనుమానాస్పద సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలని అవగాహన కల్పించాలని సూచించారు. మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులతో ముందస్తు సమావేశాలు నిర్వహించి సామరస్య వాతావరణం నెలకొల్పాలని తెలిపారు. సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణతో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు. చెక్ పోస్టులలో 24/7 సిబ్బంది విధులు నిర్వహించాలని, పోలీస్ సిబ్బంది, మునిసిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పశువుల సంతలలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించి చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని డిజిపి తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, డీసీపీలు, ఎసిపీలు, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా-కూనంనేని





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, సుజాతనగర్ ప్రాంతంలో గల మారుమూల రోడ్లను సైతం అభివృద్ధి చేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు బుధవారం సర్వారం గ్రామంలో గల ఆర్ అండ్ బి రోడ్డు కంకర మిల్లు నుండి గోపా తండా వరకు కోటి రూపాయలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం వలన చుట్టుపక్కల గ్రామాలకు రాకపోకలకు దూరం తగ్గుతుందని తెలియజేశారు ఆలియా తండా నుండి సర్వారం వరకు నిధులు మంజూరయ్యాయని మూడు కోట్ల రూపాయలు నిధులు తో లింక్ రోడ్ లోని పూర్తి చేసి ప్రజలకు రోడ్ల సమస్య లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నర్సింగ్ సాగర్ స్టేషన్ బేతంపూడి సర్వారం గ్రామాలలో రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేశామన్నారు సర్వారం గ్రామ ప్రజలతో మంచి అనుబంధం ఉందని త్వరలో అనుశెట్టిపల్లి నుండి సర్వారం రుద్రంపూర్ నుండి పాల్వంచ వరకు 600 కోట్ల రూపాయలతో రింగ్ రోడ్డు నిర్మాణం జరగబోతుందని ఈ ప్రాంతం నగరంగా రూపుదిద్దుకుంటుందని అన్నారు రోడ్ల నిర్మాణం నాణ్యతగా జరగాలని ఎల్లప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మేయర్ మూడు గణేష్ సర్పంచ్ సునీత ఆర్ అండ్ బి డిఇ నాగేశ్వరరావు తాసిల్దార్ కృష్ణ ప్రసాద్ ఎంపీడీవో భారతి ఎలక్ట్రికల్ ఏఈ కిషన్ సిపిఐ నాయకులు కుమారి హనుమంతరావు వాసిరెడ్డి మురళి భూక్యా దస్రు జక్కుల రాములు లావుడియా గోపి సర్పంచ్ రామనాధం భూక్యా శ్రీను కోమరి కృష్ణ కాంగ్రెస్ నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

**ఇబ్రహీంపట్నం), మే 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని జూపూడి గ్రామం వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. బంధువులను సాగనంపేందుకు రోడ్డువద్దకు వచ్చిన తల్లి--కొడుకులను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో తల్లి అక్కడికక్కడే మృతి చెందగా, కుమారుడు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... గుంటుపల్లి గంగాభవాని (44) తన ఇంటికి వచ్చిన బంధువులను పంపించేందుకు పెద్ద కుమారుడు గుంటుపల్లి వెంకట జితేంద్రతో కలిసి రోడ్డువద్దకు వెళ్లింది. ఇదే సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు అతివేగంగా వస్తున్న కారు అదుపుతప్పి వారిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గంగాభవాని తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందగా, వెంకట జితేంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన కారులోనే అతడిని విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంతో కిలేసపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వేగం ప్రాణాలు తీసింది...ఒక్క క్షణం నిర్లక్ష్యం ఓ కుటుంబాన్ని కన్నీటి మయం చేసింది. గ్రామస్థులు రోడ్డు భద్రత చర్యలు కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు.



వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఇందిరమ్మ చీరల పంపిణీ!!

● మహిళా శక్తికి గౌరవం
● మీ చిరునవ్వు బాధ్యత మాది
● ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 13 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం 46వ డివిజన్ ఇందిరానగర్‌లో నిర్వహించిన ఇందిర మహిళా శక్తి – – ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పేరు మీద ఉన్న ఇందిరానగర్ నుంచే ఈ కార్యక్రమం ప్రారంభం కావడం ప్రత్యేకతగా నిలిచిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మహిళల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి మహిళ చిరునవ్వు కోసం తాము బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రామగుండం అభివృద్ధి ప్రజల ఆశీర్వాదాలతోనే సాధ్యమని, అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. సమాజంలో మహిళా శక్తి ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, ప్రజలతో కలసి ఎమ్మెల్యే మాటలు ఆత్మీయతను ప్రతిబింబించాయి.

## కాలువలపై అక్రమ నిర్మాణాలు తొలగించాలి!!

● పరిశుభ్ర నగరానికి ప్రజల భాగస్వామ్యం కావాలి
● సిల్ట్ తొలగింపు ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుంది
● విద్యా, వైద్య, వ్యాపార కేంద్రంగా నగర అభివృద్ధి
● రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 13 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కాలువలపై అక్రమ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మేయర్ మహంకాళి స్వామితో కలిసి 51వ డివిజన్ అశోక్ నగర్, లక్ష్మీ నగర్ ప్రాంతాల్లో పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలువలపై నిర్మాణాల వల్ల నీటి ప్రవాహం అడ్డంకులు ఎదుర్కొని ఇళ్లలోకి నీళ్లు చేరడం, దుర్వాసన వ్యాపించి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, ఆటోలు సులభంగా రాకపోకలు సాగేందుకు వీధులు విశాలంగా ఉండాలని సూచించారు. ఖాళీ స్థలాల్లో చెత్త వేయడం సరికాదని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడవేసిన వారికి భారీ జరిమానాలు విధించాలని అన్నారు. నగరాన్ని విద్యా, వైద్య, వ్యాపార కేంద్రంగా అద్భుత నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## సాధన జూనియర్‌కాలేజీని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జూలూరుపాడు..భద్రాద్రికొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని నూతన యాజమాన్యం కరస్పాడెంట్ సురేష్ యాదవ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు సాధన జూనియర్ కాలేజీని బుధవారం కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంబించారు ఈ సందర్భంగా. ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ మారుమూల ప్రాంత నిరుపేదలకు కార్పొరేట్ విద్యను అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించినారు, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని యాజమాన్యాన్ని కోరారు. అనంతరం కరస్పాడెంట్ సురేష్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి విద్యను అభ్యశించి తల్లిదండ్రులకు మంచిపేరు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ డైరెక్టర్లు జో, నరసింహారావు, రమేష్ కళాశాల సిబ్బంది విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## బంగారంపై భారీ షాక్..

### దెబ్బ వేసిన మోడీ సర్కార్

పసిడి ప్రియులకు కేంద్ర ప్రభుత్వం కోలుకోలేని షాక్ ఇచ్చింది. ఇప్పటికే ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు సామాన్యులకు మరింత భారంగా మారనున్నాయి. బంగారం, వెండి, ప్లాటినం దిగుమతులపై సుంకాన్ని కేంద్రం ఒక్కసారిగా రెట్టింపు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 5 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని 10 శాతానికి పెంచుతూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేయగా ఈ కొత్త ధరలు మంగళవారం అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి. హైదరాబాద్ సభలో ప్రధాని మోడీ "ఏడాది పాటు బంగారం కొనడం తగ్గించాలి" అని పిలుపునిచ్చిన రెండు రోజులకే ఈ నిర్ణయం వెలువడటం గమనార్హం. ప్రస్తుతం మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1.40 లక్షల మార్కును దాటగా తాజా పెంపుతో ధరలు మరిన్ని రికార్డులను సృష్టించే అవకాశం ఉంది. పెరుగుతున్న దిగుమతుల వల్ల దేశ విదేశీ మారక నిల్వలపై పడుతున్న ఒత్తిడిని తగ్గించేందుకే కేంద్రం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవైపు ఆహార ద్రవ్యోల్బణం సామాన్యుడిని వేధిస్తుంటే మరోవైపు ఈ 'గోల్డెన్ షాక్' మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీసేలా కనిపిస్తోంది. ఈ నిర్ణయం కేవలం బంగారం, వెండి మాత్రమే కాకుండా.. ఆభరణాల తయారీలో ఉపయోగించే ఇతర విలువైన లోహాలు, ముడి పదార్థాలు, పారిశ్రామిక అవసరాలకు దిగుమతి చేసే కొన్ని వస్తువులపైనా ప్రభావం చూపనుంది. దీంతో దేశవ్యాప్తంగా బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం ధర ఇప్పటికే రూ.1.40 లక్షలకు పైగా ట్రేడ్ అవుతుండగా.. తాజా సుంకాల పెంపుతో ఆ ధరలు మరింత ఎగిసిపడే పరిస్థితి కనిపిస్తోంది.ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారతీయులు ఏడాది పాటు బంగారం కొనుగోళ్లు తగ్గించాలని ఆయన పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఆ వ్యాఖ్యలు రాజకీయ, ఆర్థిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే ఆ వ్యాఖ్యల తర్వాత రెండు రోజులకే కేంద్రం సుంకాల పెంపు నిర్ణయం తీసుకోవడం దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. ఇటీవలి కాలంలో బంగారం దిగుమతులు భారీగా పెరగడం కేంద్ర ప్రభుత్వాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరుగుతున్నప్పటికీ భారతీయులు బంగారం కొనుగోళ్లు తగ్గించకపోవడం గమనార్హం. ముఖ్యంగా పెట్టుబడుల పరంగా చాలామంది స్టాక్ మార్కెట్, రియల్ ఎస్టేట్, చిన్న వ్యాపారాలు వంటి ఇతర రంగాల కంటే బంగారానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. మార్కెట్ నిపుణులు కూడా బంగారంలో పెట్టుబడి పెట్టాలని వరుసగా సూచనలు చేస్తుండటంతో బంగారం డిమాండ్ మరింత పెరిగింది. ∵ాశ్రీంశీ =ము౦ – మాటిచ్చారు.. నిలబెట్టారు.. పవన్‌పై గిరిపుత్రుల హర్షం దీంతో దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలపై ఒత్తిడి పెరుగుతోందని కేంద్రం భావిస్తోంది. భారీ స్థాయిలో బంగారం దిగుమతులు జరగడం వల్ల విదేశీ కరెన్సీ వ్యయం అధికమవుతోంది. అందుకే బంగారం కొనుగోళ్లను కొంత మేర నియంత్రించాలనే ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్థిక వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఏడాది పాటు బంగారం కొనుగోళ్లు తగ్గితే విదేశీ మారక నిల్వలు బలోపేతం అవుతాయని కేంద్రం అంచనా వేస్తోంది. ఇక మరోవైపు దేశంలో ద్రవ్యోల్బణం కూడా ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు సామాన్యులకు భారంగా మారుతున్నాయి. ఏప్రిల్ నెల రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల గరిష్టానికి చేరుకుంది. జనవరిలో 2.74 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం.. ఇప్పుడు 3.48 శాతానికి పెరిగింది. దీనికి ప్రధాన కారణం ఆహార వస్తువుల ధరల పెరుగుదలేనని నిపుణులు చెబుతున్నారు. కొన్ని కూరగాయల ధరలు తగ్గినా.. ఇతర నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. అలాగే జ్యువెలరీ, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో కూడా ధరల భారం పెరుగుతోంది. ఏప్రిల్ నెలలో ఈ విభాగాల్లో ద్రవ్యోల్బణం 53.61 శాతానికి చేరుకోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. కేంద్రం తాజా నిర్ణయంతో బంగారం మార్కెట్‌లో మరింత కలకలం రేగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇకపై బంగారం కొనుగోలు చేయాలనుకునే వారు మరింత ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడనుంది.

## రిటైర్డ్ ఆప్కాస్ కార్మికుల ఐ ఎఫ్ ఎమ్ ఎస్ ఐ.డి తొలగించాలి.

### వియంసి అధికారులకు ఏఐటీయూసీ విజ్ఞప్తి

### కార్నర్ మీటింగ్లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా



**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి )** గత సంవత్సరం మార్చి నెల నుండి డిసెంబర్ వరకు మూడు విడతలుగా సుమారు 250 మందికి పైగా వివిధ కేటగిరీలలో రిటైర్డ్ అయినటువంటి ఆప్కాస్ కార్మికుల ఐ ఎఫ్ ఎమ్ ఎస్ ఐ.డి నేటి వరకు తొలగించడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని, దీనివలన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అర్జీలు పెట్టుకునేందుకు కార్మికులు అర్హత కోల్పోతున్నారని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా అన్నారు. బుధవారం ఉదయం 12వ డివిజన్ వినాయక నగర్ సానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్ అయిన ఆప్కాస్ కార్మికులకు ఒక్క రూపాయి కూడా ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందటం లేదని, తమ జీవిత చరమాంకం రిటైర్డ్ వయసు వరకు రక్తాన్ని చమటగా మార్చి కష్టపడిన కార్మికులు అధికారుల అలసత్వానికి బలవుతున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వృద్ధాప్య పెన్షన్ వంటి వాటికి అర్జీలు పెట్టుకోవాలంటే ఐ ఎఫెమ్ ఎస్ ఐ.డి ఆటంకంగా నిలుస్తున్నదని తెలిపారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ నేటి వరకు పరిష్కరించలేదని అన్నారు. గత సంవత్సరం మార్చి నెల, సెప్టెంబర్ నెల, డిసెంబర్ నెలల లో మూడు విడతలుగా రిటైర్మెంట్లు జరిగాయని చివరిసారిగా రిటైర్మెంట్ అయ్యి నేటికి ఐదు నెలల అవ వస్తుందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బాధ్యత వహించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్వీఎస్ చలం తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన బండి సాయి భగీరథ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలి!

**● ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి నిందితుని కఠినంగా శిక్షించి బాధితురాలి న్యాయం చేయాలి!! ● బండి సంజయ్ తక్షణమే తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలి !!!**



**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మైనర్ బాలికపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ లైంగిక దాడికి, వేధింపులకు పాల్పడిన ఘటన దేశవ్యాప్తముగా సంచలనంగా మారిన నేపథ్యంలో ఈ కేసులోని నిందితుడు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరద్ ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, విజయవాడ నగర సమితి అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గంబ డిమాండ్ చేసారు. ఈ సందర్భముగా బుధవారం దాసరి భవన్ మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుని పై లైంగిక దాడి ఆరోపణల నేపథ్యంలో బాధితురాలి వయస్సు ని నిర్ధారించి పొక్సో సెక్షన్ క్రింద ఈ నెల 8 తేదీన కేసు నమోదు చేసినప్పటికీ ఇంతవరకు నిందితుని అరెస్టు చేయకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ దేశంలో చట్టాలు బలవతులపై బలహీనంగా, బలహీనులపై బలంగా పనిచేస్తాయి అని మరోసారి నిర్ధారణ జరిగినదని ఆమె అన్నారు.కేసు నమోదై రోజులు గడుస్తున్నా,నిందితుడు బండి సాయి భగీరథ్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదు? అధికార బలాన్ని చూసుకుని చట్టం నుండి తప్పించుకునేందుకు బాధితురాలిపైనే తిరిగి కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడటం అంటే మేము అధికారంలో ఉన్నాము ఏమి చేసిన చెల్లుబాటు అవుతుందని అహంకార ధోరణితో వ్యవహరిస్తూ కేసు నీరుగార్చే ప్రయత్నాలను చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.కేసు నమోదై 5 రోజులు గడచినా అరెస్టు చేయకపోవడం నిందితున్ని గాలిస్తున్నాము ప్రత్యేక సిట్ బృందం ఏర్పాటు చేసాం అని సాగదీత దోరణి చూస్తుంటే తెలంగాణ పోలీసు శాఖ వారు ఈ కేసు విషయంలో ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారో ప్రజలకు అర్థం అవుతుందని ఆమె ఎద్దేవా చేసారు.ఇప్పటికైనా పోలీసులు తక్షమే నిందితున్ని అరెస్టు చేసి ప్రజలకు పోలీసు శాఖపై ఉన్న నమ్మకాన్ని నిలుపుకోవాలని హితవు పలికారు.ఇప్పటికైనా కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు తన నిజాయితీ నిరూపించుకోవాలని లేని పక్షంలో మీరు ఎక్కడికి వెళ్లిన మహిళా సంఘాల నిరసనలు తప్పవు అని హెచ్చరించారు. మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి మాట్లాడుతూ కేంద్రం లోని ఎన్డీయే ప్రభుత్వం మేము మహిళలను ఉద్ధరిస్తున్నాము,మాతోనే వారికీ భద్రతా,భరోసా అని కల్లబొల్లి మాటలు చెబుతూ మహిళలను వంచించే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర హోమ్ మంత్రి అమితాషా తమ మంత్రివర్గ సహచరుని కుమారుడు చేసిన నేరంపై వెంటనే స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించే విధముగా ప్రకటన చేయాలి.బండి సంజయ్ ని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేసారు.ఇటువంటి నేరాలపై విచారణ త్వరితగతిన జరిగి నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు న్యాయం చేసేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలి,అలాగే నేరస్థులు చట్టాలలో లొసుగులు ఉపయోగించుకొని తప్పించుకోకుండా పటిష్టమైన శిక్ష స్మృతిని తీసుకురావాలని విజ్ఞప్తి చేసారు.ఈ పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి బంక ఝాన్సీ,దుర్గాసి రమణమ్మ, ఏస్కె నాగూర్ బి, సీహెచ్ అనిత, వి మురళి తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర జీవన విధానమే ఆయుర్వేద సూత్రం





**విజయవాడ పశ్చిమ, మే 13:(వార్తా ప్రభ ప్రతినిధి)**సమపాళ్లలో తీసుకునే సమతుల్య ఆహారమే ఔషధంగా పనిచేస్తుందని, క్రమశిక్షణలో సాగించే సమగ్రమైన జీవన విధానమే ఆయుర్వేద వైద్య సూత్రం అని ప్రముఖ వైద్యురాలు, డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కస్తూరి శిరీష అన్నారు. కేబీఎన్ కళాశాల రసాయన శాస్త్రం, బయోటెక్నాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం "ఆయుర్వేద సూత్రం పరిచ యం" అనే అంశంపై గౌరవ ఉపన్యాస కార్యక్ర మం జరిగింది. ప్రధాన వక్తగా పాల్గొన్న డాక్టర్ శిరీష మాట్లాడుతూ ఆధు నిక జీవనశైలి కారణంగా ఏర్పడుతున్న ఒత్తిడి, నిద్రలేమి, జీర్ణ సమస్యలు వంటి వాటికి ఆయుర్వేద విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. భారతీయ సంస్కృతిలో ఆయుర్వేద వైద్య ప్రాచీనతను, ప్రాధాన్యతను వివరించారు. ఋతువులకు అనుగుణంగా మార్చుకోవాల్సిన ఆహారపు అలవాట్లు, పాటించాల్సిన దినచర్య, చేయాల్సిన యోగాభ్యాసం మొదలైన అంశాలను ఉదాహరణలతో వివరించారు. ఔషధ మొక్కల ప్రాముఖ్యత, ఇంటి వద్ద ఉపయోగించే సహజ వైద్య పద్ధతులపై అవగాహన కల్పించారు. యువత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, సహజ జీవన విధానాలను అలవర్చుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా లభించే అనేక వస్తువులు ఔషధాలుగా పనిచేస్తాయని, వాటి గురించిన ప్రాథమిక అవగాహన వినియోగం ద్వారా ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చు అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పి ఎల్ రమేష్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఒ. శైలజ, అధ్యాపకులు డాక్టర్ టి. భాగ్య కుమార్, కె.పి.టి. విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా దాతలు సౌజన్యంతో ట్రాఫిక్ సిబ్బందికి కూల్ జాకెట్స్, కూల్ క్యాప్స్ అందజేత





**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వే స వి లో తీవ్ర ఎండల దృష్ట్యా ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఉపశమనం పొందేందుకు హ్యాట్స్, వాటర్ బాటిల్స్, కూలింగ్ కళ్ల అద్దాలు, నెక్ బ్యాండ్ (చల్లగా గాలి రావడానికి) మరియు బ్యాగులతో కూడిన సమ్మర్ కిట్‌లను ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ నందు ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అంధ జేసిన విషయం విదితమే... ఈ కార్యక్రమంలో బుధవారం పోలీసు కమిషనర్ వారి కార్యలయం లో పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ చేతులు మీదుగా వేసవిలో ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది ఎండ వేడిమి నుండి ఉపసమనం పొందటానికి రోటరీ క్లబ్ మరియు లైన్స్ క్లబ్ వారి సహకారంతో సిబ్బందికి కూల్ జాకెట్స్ మరియు కూల్ క్యాప్స్ లను అందించారు.ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ...... విజయవాడ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేవిధంగా పలు చర్యలు తీసుకోవడం జరిగింది, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధిస్తున్నాము, క్షేత్ర స్థాయిలో సామాన్య ప్రజలకు కనిపించేది ట్రాఫిక్ పోలీసులే, ఎండల్లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు కు రక్షణ గా నిలిచే కిట్ లు అంధజేయడానికి ముందుకు వచ్చి సహకారం అందించిన దాతలకు తమ పోలీసు తరపున ధన్యవాదాలు తెలిపారు. మన జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో (కమ్యూనిటీ స్పాన్సర్‌షిప్) ఇప్పటివరకు 10,873 కెమెరాలను ఏర్పాటు చేశాము. ఒకే ఏడాదిలో పోలీస్ శాఖ తన శక్తివంచన లేకుండా కృషి చేసి, దాతలను ప్రోత్సహించి ఇన్ని కెమెరాలను ఏర్పాటు చేయడం ఒక రికార్డు. కేవలం కెమెరాలు పెట్టడమే కాకుండా, అవి పనిచేస్తున్నాయో లేదో తెలుసుకోవడానికి ఒక రియల్ టైమ్ అప్లికేషన్ అభివృద్ధి చేశాము. ప్రస్తుతం 10,873 కెమెరాలలో దాదాపు 97శాతం (10,565 కెమెరాలు) నిరంతరం పనిచేస్తున్నాయి.ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ నేరస్థులకు ఏమాత్రం సురక్షితం కాదు" అనే నినాదంతో మేము ముందుకు వెళ్తున్నాము. 2025లో మన రికవరీ శాతం 84 శాతం ఉండగా, 2026 మొదటి నాలుగు నెలల్లో అది 86 శాతంకి పెరిగింది. ఎఫ్.ఆర్.ఎస్. కెమెరాల ద్వారా నేరస్తులనే కాకుండా మూడు సంవత్సరాల క్రితం మిస్సింగ్ అయిన వ్యక్తిని కూడా గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతున్న నేపథ్యంలో, ఈ సాంకేతిక విప్లవం భద్రత విషయంలో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తోంది. అని తెలిపారు.ట్రాఫిక్ నియంత్రణలో అస్త్రం యాప్ ను ఉపయోగించి నగరంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగింది. ప్రతి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సాంద్రతను రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తున్నాము. గతంలో 20 నిమిషాలు పట్టే వేచి ఉండే సమయాన్ని ఇప్పుడు 2 నిమిషాలకు తగ్గించాము., రాబోయే గంటల్లో లేదా మరుసటి రోజు ఏ జంక్షన్ వద్ద ఎంత ట్రాఫిక్ ఉండబోతుందో ఈ వ్యవస్థ ముందుగానే అంచనా వేస్తుంది.ఈ సిస్టమ్ ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న అధికారుల పనితీరును కూడా ప్రతి నెలా మూల్యాంకనం చేస్తున్నాము., టెక్నాలజీని ఉపయోగించి ప్రతి జంక్షన్ వద్ద ఉన్న ట్రాఫిక్ రద్దీని లెక్కిస్తున్నాము.కొత్తగా వాహనదారులకోసం ప్రత్యేకంగా సిటిజన్ అప్లికేషన్ రూపొందించాము. దీని ద్వారా అత్యవసర సమయాల్లో డ్రోన్‌లను పంపి ఎందుకు ట్రాఫిక్ ఆగింది తెలుసుకునే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలగే ఈ-పాత్ అంబులెన్స్‌ల కోసం 'గ్రీన్ ఛానల్'ను ఏర్పాటు చేసాము. దీని ద్వారా అంబులెన్స్‌లు ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా సిగ్నల్స్ స్వయంచాలకంగా క్లియర్ చేయబడతాయి. అదేవిధంగా వి.వి.ఐ.పి/ వి.ఐ.పి.లు కూడ త్వరగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.అనంతరం విధులలో విశేష ప్రతిభ కనపరిచిన అధికారులకు మరియు సిబ్బందిని ప్రశంసా పత్రాలతో అభినధించారు. సమ్మర్ కిట్లను అంధించడానికి సహకరించిన ధాతలు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్.బలగోపాల్, సెక్రటరీ ఎం రాంగోపాల్ రావు మరియు లైన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు వి.వి.పి.ఎస్.ఆంజనేయులు, ఉపా అధ్యక్షులు చెన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి లను దుశ్శాలువా, మేమేంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షిరీన్ బేగం ఐ.పి.ఎస్., సైబర్ క్రైమ్ డి.సి.పి. శ్రీమతి కృష్ణ ప్రసన్న ఐ.పి.ఎస్, ఏ.సి.పి., ఇన్స్పెక్టర్ , రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్.బలగోపాల్, సెక్రటరీ ఎం రాంగోపాల్ రావు మరియు లైన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు వి.వి.పి.ఎస్.ఆంజనేయులు, ఉపా అధ్యక్షులు చెన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి , రోటరీ క్లబ్ మరియు లైన్స్ క్లబ్ ప్రతినిధులు, మరియు ట్రాఫిక్ ఎస్.ఐ.లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 16 న కృష్ణా నదిలో అమ్మవారి విగ్రహం నిమజ్జనంకి తరలి రండి



**చెరుకుపల్లి మండలం మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 16 న జరిగే అమ్మవారి విగ్రహ నిమజ్జనంకు భక్తులు తరలి రావాలని పొన్నపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం గోవాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఇప్పటివరకు 10 అమావాస్య కార్యక్రమాలు ఎంతో అద్భుతంగా ఆనందంగా చేసుకోవడం జరిగింది. ఈ నెలలో 16 5 2026 శనివారం వైశాఖ అమావాస్య సందర్భంగా కోటి కుంకుమార్చన మరియు సామూహిక లలితా పారాయణా ఆరోజు శని జయంతి కూడా మనకి కలిసొచ్చింది. ఆరోజునే చండీ హోమం కూడా అత్యంత వైభవోపేతంగా జరుగుతుంది. తదనంతరము అన్నప్రసాద వితరణ తదనంతరం అమ్మవారిని కోలాటాలతో భజన కార్యక్రమాలతో విజయవాడ కృష్ణా నదిలో విగ్రహ నిమజ్జనం జరుగుతుంది. కావున భక్త మహాశయులు భజన సంఘాల ఆర్గనైజర్లు కమిటీ సభ్యులు మహిళా తల్లులు అందరూ కూడా ఉదయం ఎనిమిది గంటలకల్లా రావలసిందిగా పొన్నపల్లి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

## నా నగరం - నా బాధ్యత అని ప్రతి ఒక్కరూ భావించాలి

### స్వచ్ఛ్ విజయవాడ లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి.లక్ష్మీశ





**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నా నగరం నా బాధ్యత అంటూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బి.ఆర్.టి.ఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్ నుండి భగత్ సింగ్ రోడ్ వరకు కాలినడకన పారిశుధ్య నిర్వహణపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కాలుష్య రహిత నగరాన్ని నిర్మించేందుకు ఎండ్ టు ఎండ్ రోడ్లు ఉండేటట్టు చర్యలు తీసుకుంటున్నామని తద్వారా డస్ట్ లేకుండా కాలుష్యాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ--2026 కార్యక్రమంలో భాగంగా నగరంలో స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి లక్ష్మీశ ప్రత్యేక శుభ్రత కార్యక్రమంలో పాల్గొని తామే స్వయంగా చీపురు పట్టుకొని రహదారి పరిసరాల్లో శుభ్రత నిర్వహిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.నగర పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని, స్వచ్ఛమైన విజయవాడ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు స్వచ్ఛ సర్వేక్షణ ఓటింగ్‌లో చురుకుగా పాల్గొని విజయవాడకు ఉత్తమ ర్యాంకు తీసుకురావాలని కోరారు.మరోవైపు టిఫిన్ బండ్ల వద్ద వారు వేడివేడి ఆహారాన్ని సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్ పై వేయటం వలన ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కర్రీ పాయింట్ల వద్ద టిఫిన్ బండ్ల వద్ద వేడి వేడి ఆహారాన్ని 120 మైక్రోన్స్ కంటే తక్కువగా ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లలో వేయటం వల్ల, ఆ ప్లాస్టిక్ వేడిలో కరిగి ఆహారం ద్వారా శరీరం లోపలికి వెళ్లి క్యాన్సర్కి కారకాలు అవుతాయని అన్నారు. ఒకవైపు అధికారులు అధికారులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నప్పటికీ ప్రజలు కూడా తమ వైపు నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మారివేయాలని పర్యావరణహితమైన వస్తువులనే వాడేటట్టు వారు కూడా బాధ్యత వహించాలని అన్నారు. నగరంలోని భవన నిర్మాణాలను ప్రజలు సరిగా నిర్వహించకుండా కాలువల్లో పారి వేయటం వల్ల కాలువలు నిండిపోయి దోమలు వచ్చే అవకాశాలు నందున ప్రజలు అభ్యర్థాలను విజయవాడ నగరపాలక సంస్థ వారికి అందించాలని వియంసిపారు భవనం వ్యర్థాల నుండి ఇటుకలు ఫీవర్ బ్లాక్స్ వంటి సంపదను సృష్టించే వస్తువులను తయారు చేస్తారని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, యస్ ఈ వర్క్స్ చంద్ర శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## మూగజీవిపై కర్కశత్వం



**ఇబ్రహీంపట్నం, మే 13(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నంలోని గురుప్రియ అపార్ట్‌మెంట్ సమీపంలో కుక్క పిల్లని కొట్టి చంపి ఘటన వెలుగులోకి వచ్చింది.ఒక వ్యక్తి వీధి కుక్కపిల్లను కొట్టి చంపినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జంతు ప్రేమికులు మే 11వ తేదీన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూగజీవాలు హింస చట్టాల కింద కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సాహో ఫౌండేషన్ ఘన సత్కారం

**ఆత్మకూరు మే 13 (వార్తాప్రభ)**పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మర్రిపాడు మండలంలో 550 పైన మార్కులు సాధించిన 26 మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులను సాహో ఫౌండేషన్ మర్రిపాడు వారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీ రావు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించి అభినందనలు తెలియజేయడం మంచి కార్యక్రమమనీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సాహో ఫౌండేషన్ వారికి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు,ప్రధానోపాధ్యాయులకు,తల్లిదండ్రుల కు,మండల విద్యాశాఖ అధికారులకు అభినందనలు తెలియజేశారు.సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిష్ బిట్ సాఫ్ట్ వేర్ కంపెనీ అధినేత పడచల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఆయుధం చదువు మాత్రమేనని,విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ రావు యిచ్చిన స్ఫూర్తిదాయకమైన సందేశం విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది.అనంతరం మర్రిపాడు మండల కేంద్రంలో విజయోత్సవ



ర్యాలీని నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో మర్రిపాడు ఎస్సీ కాలనీ నందు ఒకటవ తరగతి మరియు ఆరవ తరగతిలో చేరబోయే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని వివరించి ప్రభుత్వ పాఠశాలలో చేరవలసిందిగా విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో చివరగా విద్యాశాఖ అధికారులు అతిథులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు అందరూ కలిసి సాహో ఫౌండేషన్ ఏర్పాటు చేసిన విందు భోజనంలో పాల్గొనారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు



డివిజనల్ విద్యాశాఖ అధికారి జానకిరామ్ మండల విద్యాశాఖాధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి,మర్రిపాడు సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసులు నందవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ పద్మలత వేణుగోపాల్ మస్తాన్ మారుతి కేశవరెడ్డి శ్రీనివాసులు విజయ భాస్కర్ జి.శ్రీనివాసులు విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులుఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ త్రికోటేశ్వర విద్యాలయ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన



**చేజర్ల మే 13 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని ఆదురుపల్లి గ్రామంలో శ్రీ త్రికోటేశ్వర విద్యాలయం కరస్పాండెంట్ లక్ష్మీ నరసారెడ్డి సుప్రియ దంపతులు డైరెక్టర్ సుధాకర్ రెడ్డి ప్రిన్సిపాల్ కృష్ణ చైతన్య కలిసి నూతన పాఠశాల భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని బుధవారం ఆదురుపల్లి గ్రామంలో నిర్వహించారు.అనంతరం పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అన్నీ వసతులతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో అత్యాధునిక సౌకర్యాలతో కొత్త మౌళిక వసతులతో కూడిన నూతన భవనం నిర్మిస్తున్నామని తెలిపారు.పేద విద్యార్థులకు కూడా సాధారణ ఫీజులతో కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విద్యార్థినీ విద్యార్థులు మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలీపట్నం మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండ్‌ను కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, బస్టాండ్ పరిశుభ్రత, బస్సుల సమయపాలన, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులకు స్పష్టం చేసిన కలెక్టర్, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రద్దీ సమయాల్లో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని డిపో మేనేజర్ పెద్దిరాజుకు సూచించారు.

# కౌతవరం జడ్పీహెచ్ఎస్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

**- జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**పాఠశాల ప్రహరి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు**



**కౌతవరం: మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కౌతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ గుడ్లవల్లేరు మండలం కౌతవరంలోని కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)ను సందర్శించారు. పాఠశాల అభివృద్ధిపై కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించే దిశగా పాఠశాల ప్రహరి నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పాఠశాలలోని మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, భోజనశాల, తరగతి గదులు తదితర మౌలిక వసతులపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న



సమస్యలను తెలుసుకుని, అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రహరి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని డ్వామా, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు.పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతలు సహకరించేందుకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా బలోపేతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ పేర్కొంటూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సాహం లభించేలా ఇండోర్ స్పోర్ట్స్‌కు అనువైన భవన నిర్మాణ రూపకల్పన చేపట్టాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని కుమారి, కన్సల్టెంట్ సిహెచ్ అశోక్ రాజు, ఇతర ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.

# ఇంటి నుంచి వెళ్లిపోయిన బీటెక్ విద్యార్థి ఆచూకీ మచిలీపట్నంలో లభ్యం...



**మచిలీపట్నం మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుడివాడకు చెందిన బీటెక్ విద్యార్థి గణేష్ మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. కుమారుడు కనిపించకపోవడంతో బంధువులు, స్నేహితులు పలుచోట్ల గాలింపు చర్యలు చేపట్టారు. ఎంతకీ ఆచూకీ తెలియకపోవటంతో గుడివాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో గుడివాడ నుంచి వెళ్లిపోయిన గణేష్ మచిలీపట్నం మంగినపూడి బీచ్ వద్ద కనిపించాడు. స్థానికులు బీటెక్ విద్యార్థి వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే మచిలీపట్నానికి చేరుకున్న తల్లిదండ్రులు గణేష్‌ను కలుసుకుని ఇంటికి తీసుకెళ్లారు.కొడుకు సురక్షితంగా తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. గణేష్ ఆచూకీ గుర్తించి సమాచారం అందించిన స్థానికులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొండపల్లిలో సంప్ ల నిర్మాణం అవశ్యం

**- ఆర్ డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బాల శంకరరావు**



**ఇబ్రహీంపట్నం, మే 13 (వార్తా ప్రభ ప్రతినిధి):** పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి సంప్ లు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందని ఆర్ డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ డి.బాలశంకరరావు సూచించారు. కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయానికి బుధవారం విచ్చేసిన ఆయన మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, కమిషనర్ బి.శ్రీనివాసులు, కౌన్సిలర్ లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపల్లి పట్టణం, మైలవరం నియోజకవర్గానికి పంపింగ్ స్కీం నుంచి తాగునీరు సరఫరా చేయడం వల్ల చివరి ప్రాంతాలకు తాగునీరు అందని పరిస్థితి ఉందన్నారు. అందువల్ల ప్రతి ప్రాంతానికి 30 వేల లీటర్ల సామర్థ్యంతో సంప్ లు నిర్మించుకోవాలన్నారు. దీనివల్ల అన్ని ప్రాంతాలకు పుష్కలంగా తాగునీరు సరఫరా చేయవచ్చన్నారు. దీనిపై కౌన్సిల్ దృష్టి సారించాలని కోరారు. పైలట్ ప్రాజెక్టుగా కొన్ని ప్రాంతాల్లో సంప్ లు నిర్మాణం చేసి తాగునీరు సరఫరా చేయాలన్నారు. ప్రస్తుతం మెగా సంస్థ పైప్ లైన్ల నిర్మాణం చేస్తుందని ఇది పూర్తయితే లీకేజీల సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అలాగే ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత జంపాల సీతారామయ్య, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్ చనమోలు నారాయణ, కో - ఆప్షన్ మెంబర్ యర్రంశెట్టి నాని, ఇబ్రహీంపట్నం పీఏసీఎస్ చైర్మన్ కోయ నెహ్రూ, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ దయానంద్, మున్సిపల్ ఏఈ మౌష్మీ గనియా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీలో ఉద్యాన పంటలకు సరైన ధర నిర్ణయించాలి

**నిబంధనలలో లేని పంటలకు జిల్లా కమిటీలో పరిహారం నిర్ణయించాలి - జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ..**



**ఏలూరు, మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ లోని నిర్వాసితులకు ఉద్యాన పంటల పంటలకు నిబంధనల మేరకు ధరలను నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేటు గౌతమీ సమావేశ హాలులో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, రహదారి, తదితర ప్రోజెక్టుల నిమిత్తం భూసేకరణ చేసిన రైతులకు ఉద్యానవన పంటల పరిహారం నిబంధనల మేరకు చెల్లింపులు చేయాలన్నారు. నిబంధనలతో లేని డ్రాగన్ ఫ్రూట్ వంటి కొన్ని ఉద్యానవన పంటలకు అందించాల్సిన పరిహారాన్ని జిల్లా స్థాయి కమిటీలో సభ్యులతో చర్చించి న్యాయమైన రేట్లను నిర్ణయించాలని, రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బుట్టాయిగూడెం మండలం బుట్టాయిగూడెం రైతు నుండి 3.46 ఎకరాలు భూసేకరణ చేయడం జరిగిందని, సదరు భూమిలో రైతు డ్రాగన్ ఫ్రూట్ పండిస్తున్నారని, ప్రభుత్వ నిర్దేశించిన జీవోలో డ్రాగన్ ఫ్రూట్ పంటకు పరిహారం అంశం లేనందున జిల్లా స్థాయి కమిటీ పూర్తి అధ్యయనం చేసి రైతులకు నష్టం జరగకుండా రేటును నిర్ణయించాలని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ సాగు ఉన్న అనంతపురం,



ప్రకాశం, పల్నాడు జిల్లలలో అక్కడ ఉన్నతాధికారులతో సంప్రతించి రేటును నిర్ణయించాలని ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియలో రైతులకు ఉన్న పంటలకు న్యాయమైన పరిహారం అందించే దిశగా అధికార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన జీవో ప్రకారం వివిధ పంటలకు అమలులో ఉన్న రేట్లను అనుసరించాలని, లేని పంటలకు జిల్లా స్థాయా సంఘంచే రైతులకు సంతృప్తి చెందేలా రేట్లను నిర్ధారించి నష్టపరిహారాన్ని అందించాలని అన్నారు. జిల్లా స్థాయా సంఘం సమావేశమై సంబంధిత పంటలు సాగు వ్యయం, దిగుబడి, మార్కెట్ ధరలు మరియు రైతులకు కలిగే నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన రేట్లు నిర్ణయించాలని ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ పారదర్శకంగా, రైతులకు అనుకూలంగా నిర్వహించబడాలని అధికారులకు సూచించారు. రైతులు అభ్యంతరాలు, సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. బుట్టాయిగూడెం మండలం బుట్టాయిగూడెం భూ సేకరణలో ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసి బుట్టాయిగూడెం మండలం కుదలిపాడు, కూనవరం గ్రామ ప్రజలకు గృహాలను అప్పజెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో భూసేకరణల స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.అంజనేయులు, జిల్లా వ్యవసాయ శాఖ జెడి యస్.కె.హబీబ్ భాషా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, జిల్లా పట్టు పరిశ్రమలు శాఖ అధికారి ఐ.శ్రీనివాసు,వెంకటరామన్నగూడెం శాస్త్రవేత్త డా.సుశీల, బుట్టాయి గూడెం మండలం ఉద్యానవన శాఖ అధికారి యన్.ప్రసన్నలక్ష్మి, సంబంధిత శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుజనా చౌదరి కార్యాలయంలో ఎల్వోసీ అంద చేత..



**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి )** పశ్చిమ నియోజకవర్గం 52 వ డివిజన్ కు చెందిన తలకోల భారతి జీర్ణాశయ సమస్యతో బాధపడుతోంది. ఆమెకు అత్యవసర వైద్యం కోసం 4,00,000/- రూపాయల ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.. ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించడంతో ఆమెకు అవసరం అయిన వైద్యం అందించేందుకు సీఎం సహాయ నిధికి ఎమ్మెల్యే సుజనా చౌదరి లేఖ రాసారు.. దీనికి సంబంధించిన ఎల్వోసీ ను బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అంద చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, 39 వ డివిజన్ మాజీ కార్పొరేటర్, బిజెపి నాయకుడు నరేంద్ర రాఘవ సుజనా మిత్రలు పాల్గొన్నారు..

# పుల్లేటికట్ట డ్రైన్ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పులేటి కట్ట డ్రైన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బెత్లెహేమ్ నగర్, జియాన్ బైబిల్ రోడ్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ, గుణదల, ఈఎస్ఐ హాస్పిటల్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయి లో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పుల్లేటి కట్ట డ్రైన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని అందులో ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. తదుపరి జియాన్ బైబిల్ స్కూల్ వద్ద పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు డివైడర్ల వద్ద డస్ట్ లేకుండా పరిశుద్ధ నిర్వాహణ పూర్తి స్థాయిలో ఉండాలని అన్నారు. తదుపరి ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ను పరిశీలించారు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వద్ద ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ను పరిశీలించి నగరంలోని మరుగుదొడ్లన్నీ పరిశుభ్రంగా ఉండేటట్టు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని ముఖ్యంగా ఖాళీ స్థలాలలో వ్యర్థాలు ఎక్కువగా ఉన్నాయని గమనించి వాటిని కూడా అధికారులు ప్రత్యేక డ్రైవ్ లో తొలగించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం

**సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని అమ్మితే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తాం**





**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి లక్ష్మీశ ఆదేశాల మేరకు సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ బ్యాన్ లో భాగంగా, నగర పరిధిలో గల అన్ని డివిజన్లో విస్తృతంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై డ్రైవ్ నిర్వహించి 15 కేజీ ప్లాస్టిక్ ని సీజ్ చేశారని, వ్యాపారస్తులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మితే వారి ట్రైన్ లైసెన్స్ లు రద్దు చేస్తామని విజయవాడ



నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు మాట్లాడుతూ నగర పరిధిలో ఉన్న అన్ని షాపుల్లో శానిటరీ సూపర్వైజర్, ఇన్స్పెక్టర్ మరియు సెక్రెటరీలతో బుధవారం ఉదయం పలు షాపులను తనిఖీ చేసి రైడ్ నిర్వహించి 15 కేజీల సింగిల్ న్యూస్ ప్లాస్టిక్కు సీజ్ చేసి, 15,400 రూపాయల జరిమానా విధించారని తెలిపారు. పర్యావరణహితమైన వస్తువులే వాడాలని, ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజలకు, వినియోగదారులకు, అమ్మేవారికి, ప్రజారోగ్యం సిబ్బంది అవగాహన కల్పించారు. 120 మైక్రోన్ల కంటే తక్కువగా ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కలవకుండా పర్యావరణానికి హాని కల్పించేవని వారికి చెప్పి, కేవలం పర్యావరణహితమైన గుడ్డ సంచులు, జ్యూట్ బాగులు, పేపర్ కవర్లు, వాడాలని వాళ్లకి అవగాహన కల్పించారు.

# ఓపిక జీవితాల్లో ఔషధ మూలిక




అమూల్యమైన ఓపిక
ఆనందాల వేదిక
కల్గియుంటే మాత్రము
బంగారమే జీవితము
జీవితాల్లో దీపిక
భగవంతుని కానుక
ఉంటేనే ఓపిక
అగును చైతన్య గీతిక
చేస్తుంది అద్భుతాలు
ఇస్తుంది సత్ఫాలితాలు
ఘన కార్యాల సాధనకు
ఓపిక ఉంటే బహు మేలు

పరమౌషధ మూలిక
విలువైన మణి హారిక
అసమానమైన ఓపిక
ఉండాలని చిరు కోరిక
ఓపికే లేని వాడు
అది బ్రతుకున లేని నాడు
అభివృద్ధికి కడు దూరము
అక్షరాలది సత్యము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# రోడ్డు నాశనం చేశారు

**నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి ఫైన్ విధించాలని అధికారులకు స్థానికుల విజ్ఞప్తి**



**కొండపల్లి, మే 13 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి బృందావన్ కాలనీలో ఓ ఖాళీ స్థల యజమాని వర్షా కాలంలో నీరు నిల్వ ఉండకుండా మట్టి తోలించారు. ఈ క్రమంలో ఆ రోడ్డు మార్గం నిండా మట్టి పడిపోయింది. అక్కడే ఉన్న డ్రెయినేజీ కూడా పూడుకుపోయింది. వర్షం కురిస్తే కాలనీ ప్రజలు జారి పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. దీనిపై ఓ స్థానికుడు రోడ్డుపై పడిన మట్టిని తొలగించమని యజమానికి తెలుపగా నిర్లక్ష్యంగా సమాధానమిచ్చిన్నట్లు చెబుతున్నారు. దీంతో స్థానికుడు ఇద్దరు మహిళా కూలీలతో మట్టిని తొలగించే ప్రయత్నం చేసినా రోడ్డుకు అతుక్కుపోయి తొలగించడం కష్టంగా మారిందని అంటున్నారు. మున్సిపల్ అధికారులైనా స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి ఫైన్ వేసి మున్సిపల్ సిబ్బందితో క్లీన్ చేయిస్తే వర్షం పడినప్పుడు జరిగే ప్రమాదాలను నివారించవచ్చని బృందావన్ కాలనీ ప్రజలు అంటున్నారు.

## అగ్నిమాపక చర్యలు పాటించనందుకు బబ్బురి గ్రౌండ్స్ లో గ్యాస్ సిలిండర్ సీజ్ చేసిన విఎంసి ఫైర్ సిబ్బంది



**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అగ్నిమాపక చర్యలు పాటించనందుకు బబ్బురి గ్రౌండ్స్ లో గల గ్యాస్ సిలిండర్ ను సీజ్ చేశారు. విఎంసి ఫైర్ సిబ్బంది. బుధవారం సాయంత్రం బబ్బురి గ్రౌండ్స్, భవానిపురం నందు విజయవాడ నగరపాలక సంస్థ రీజినల్ ఫైర్ ఆఫీసర్ డి. మాల్యాద్రి సిబ్బంది తో ఆకస్మికంగా తనఖి నిర్వహించారు. ఈ పర్యటనలో కామన్ కిచెన్ ఉన్నపటికీ అమ్యూజ్మెంట్స్ వద్ద, అగ్ని ప్రమాదం జరిగే అవకాశం ఉండే ప్రదేశాలలో వంట చేస్తున్నడం గమనించి, అవి అగ్ని ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉన్నందున గ్యాస్ సిలిండర్ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ యఫ్ ఓ మాల్యాద్రి మాట్లాడుతూ ఎగ్జిబిషన్ ఆవరణలో స్టాల్స్ వద్ద కాకుండా కామన్ కిచెన్ దూరంగా ఒకటి అందరి కోసం పెట్టుకుని వంట వండాలని గంటం లో వారికి ఆదేశించినప్పటికీ వారు పాటించకుండా అమ్యూజ్మెంట్స్ సైడ్ బహిరంగ ప్రదేశంలో వండటం సురక్షితం కాదని గ్యాస్ సిలిండర్ను సీజ్ చేశారని, అంతేకాకుండా వారు అగ్నిప్రమాదం జరగకుండా వారు ఎటువంటి చర్యలు పాటించాలి వంటి అంశాలపై వారికి పూర్తిగా అవగాహన కల్పించమని తెలిపారు. మరోసారి అగ్నిమాపక చర్యలు పాటించకుండా ఏమైనా చేస్తే ఎగ్జిబిషన్ నే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాల్లో జన చైతన్య సమితి చేస్తున్న సేవలు మరువలేనివి

**- పెదకూరపాడు తహసిల్దార్ నీలి ధనలక్ష్మి**




**పెదకూరపాడు, మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సామాజిక సేవా కార్యక్రమాలలో జన చైతన్య సమితి చేస్తున్న సేవలు మరువలేనివని తహసిల్దార్,పెదకూరపాడు స్పెషల్ ఆఫీసర్ నీలి ధనలక్ష్మి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని తాసిల్దార్,ఎంపీడీవో, అగ్రికల్చర్,ఉపాధి హామీ,గృహ నిర్మాణ తదితర శాఖల ప్రాంగణంలో జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2 వ చలివేంద్రాన్ని తహసిల్దార్ నీలి ధనలక్ష్మి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ధనలక్ష్మి మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయని వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల దాహార్తిని తీర్చటానికి జన చైతన్య సమితి చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. జన చైతన్య సమితి ప్రతినిధి లియాఖాత్ ఆలి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడకూడదని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, రెవిన్ ఇన్స్పెక్టర్ నేలటూరి వంశీకృష్ణ ,విలేజ్ రెవెన్యూ అధికారులు మట్టుపల్లి శిలువ కుమార్(లగడపాడు), నల్లమోతు నరసింహారావు, షేక్ జాన్ సైదా (పెదకూరపాడు),పెరికల నాయుడమ్మ (పాటిబండ్ల), జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు,షేక్ సుభాని తదితరులు ఉన్నారు.



ప్రమాద బాధితుడి కుటుంబానికి చెక్కును అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ జగన్

# కేంద్ర ప్రభుత్వం చే జాతీయస్థాయి క్విజ్ పోటీలు




**విజయవాడ, మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి):**హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహకారంతో మై భారత్ ద్వారా యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ వికసిత్ వైబ్రంట్ విలేజెస్ ప్రోగ్రాం (వీవీవీపీ)-2026 కోసం జాతీయ స్థాయి క్విజ్‌ను ప్రారంభించింది. మై భారత్ వెబ్‌సైట్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. 2026 జూన్‌లో సరిహద్దు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో జరిగే కార్యక్రమంలో పాల్గొనే యువతను ఎంపిక చేయడంలో మొదటి దశగా ఈ క్విజ్ జరుగుతుంది. యువత నేతృత్వంలో చేపట్టే జాతీయ కార్యక్రమమే వికసిత్ వైబ్రంట్ విలేజెస్ ప్రోగ్రాం - 2026. లేహ్-లదాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ సహా వ్యూహాత్మక ప్రాధాన్యమున్న ప్రాంతాల్లోని సరిహద్దు గ్రామాల అభివృద్ధిలో క్షేత్రస్థాయిలో పాల్గొనడాన్ని, సామాజిక భాగస్వామ్యాన్ని, సాంస్కృతిక వినిమయాన్ని, అవగాహనను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యం. దేశవ్యాప్తంగా 2026 మే 10 నుంచి 20 వరకు ఆన్‌లైన్ క్విజ్ నిర్వహిస్తారు. వికసిత్ వైబ్రంట్ విలేజెస్ ప్రోగ్రాం దార్శనికత, లక్ష్యాల గురించి పోటీదారుల్లో అవగాహన పెంపొందించడం, దేశ నిర్మాణంలో, సరిహద్దు ప్రాంతాల అభివృద్ధి లో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యం. సరిహద్దు గ్రామాల అభివృద్ధి, స్థానిక సంస్కృతి, పర్యావరణ అవగాహన, పరిపాలన కార్యకలాపాలు, సమాజ భాగస్వామ్యం, సరిహద్దు ప్రాంతాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చేపడుతున్న ప్రయత్నాల గురించి తెలుసుకొనే వేదికగా ఈ క్విజ్ పనిచేస్తుంది. క్విజ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి అర్హత, శారీరక ధారుఢ్య పరీక్షలు నిర్వహిస్తారు. అనంతరం వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 500 మంది మై భారత్ స్వచ్ఛంద సేవకులను 2026 జూన్లో నిర్వహించే వికసిత్ వైబ్రంట్ విలేజెస్ ప్రోగ్రాంలో ఒక వారం పాటు పాల్గొనేందుకు ఎంపిక చేస్తారు. గుర్తించిన సరిహద్దు గ్రామాల్లో క్షేత్రస్థాయి కార్యక్రమాల్లోనూ, సామాజిక కార్యకలాపాల్లోనూ ఎంపికైన స్వచ్ఛంద సేవకులు నిమగ్నమవుతారు. క్షేత్రస్థాయి అభివృద్ధికి, జాతీయ సమైక్యతకు సంబంధించిన స్వచ్ఛతా డ్రైవ్‌లు, యువతతో చర్చలు, పర్యావరణపరమైన కార్యక్రమాలు, సాంస్కృతిక వినిమయ కార్యకలాపాలు, అవగాహన సదస్సులు, కెరీర్ కౌన్సిలింగ్ సెషన్లు, ప్రయోగాత్మక అభ్యాస అవకాశాలపై దృష్టి సారిస్తారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలనే లక్ష్యంలో చురుకైన భాగస్వామిగా యువతను శక్తిమంతం చేయాలనే ప్రభుత్వం అంకితభావాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. అలాగే శక్తిమంతమైన, స్థిరమైన సరిహద్దు సమాజాలకు ఇస్తున్న ప్రాధాన్యంపై అవగాహనను పెంపొందిస్తుంది. ఆసక్తి ఉన్న యువత “ MY Bharat portal “ ద్వారా క్విజ్‌లో పాల్గొనవచ్చు.

# ఏఐఓసీడీ దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలి

**కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు**



**అమలాపురం : మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా కెమిస్టుల జీవనాధారం, ప్రజారోగ్య పరిరక్షణ కోసం మే 20న నిర్వహించనున్న ఏఐఓసీడీ దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని కోనసీమ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం అమలాపురంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కోనసీమ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సమావేశం ఘనంగా నిర్వహించారు. సమావేశానికి మండల అధ్యక్షుడు కొమ్మూరి వెంకటాచల ప్రసాద్ అధ్యక్షత వహించగా జిల్లాలోని పలు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో కెమిస్టులు, మెడికల్ షాప్ నిర్వాహకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొమ్మూరి వెంకటాచల ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రం, దేశవ్యాప్తంగా అక్రమ ఫార్మసీలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హతలు లేకుండా మందుల విక్రయాలు నిర్వహించడం వల్ల ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. ముఖ్యంగా వైద్యుల పర్యవేక్షణ లేకుండా యాంటీబయాటిక్స్ విక్రయించడం భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా ఏఐ సాంకేతికతను ఉపయోగించి నకిలీ ప్రిస్క్రిప్షన్లు సృష్టించి మందులు కొనుగోలు చేసే ఘటనలు పెరుగుతున్నాయని, ఇది సమాజానికి ముప్పుగా మారుతోందన్నారు. కెమిస్టుల హక్కులను పరిరక్షించడంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమ ఫార్మసీలపై ప్రత్యేక దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మెడికల్ రంగంలో నైతిక విలువలు పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మే 20న జరిగే దేశవ్యాప్త బంద్‌కు జిల్లాలోని అన్ని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా మద్దతు తెలపాలని సమావేశంలో తీర్మానించారు. ఈ బంద్ ద్వారా ప్రభుత్వ దృష్టికి కెమిస్టుల సమస్యలను తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా ఈ బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్‌వీఎస్ శ్రీనివాసమూర్తి, వివిఎస్ఎన్ మూర్తి (బాబి), బీఎస్ఎస్ రామకృష్ణతో పాటు అసోసియేషన్ కమిటీ సభ్యులు, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం బంద్ విజయవంతం కోసం కార్యాచరణపై చర్చించారు.

## స్వచ్ఛ పదంతో ప్రజారోగ్యం...



**గుడ్లవల్లేరు: మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛ పదంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రత చేయటం వలన ప్రజారోగ్యం ఏర్పడుతుందని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మండలంలో శేరీ కల్వపూడి గ్రామంలో స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్తను మదుగుగా ఉన్నటువంటి చెట్లను తొలగించటం వంటి కార్యక్రమాలు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీడీఓ ఇమ్రాన్ తెలిపారు. అదే గ్రామంలో చెత్త సంపద కేంద్రాలను గమనించి అవి పని చేసే విధానాన్ని ఇంకా మెరుగా అభివద్ధి చేయాలని ఆదేశించారు. డోర్ టూ డోర్ చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించారు. ఇదే కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీఓలు జి.ఎస్.ఎస్.అంజనాదేవి, వి.ఎలీషారావు గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సాధించిన గంధశిరి దుర్గయ్య




**విజయవాడ, మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో షాలేము ప్రార్ధన మందిరం వ్యవస్థాపకులు, విజయవాడ వాంబే కాలని ప్రాంత వాస్తవ్యులు గంధశిరి దుర్గయ్య (ఆనందరావు) చోటు సాధించారు. ఫిబ్రవరి 2వ తేదీన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో హైదరాబాదులో సామూహిక కీ బోర్డువాయించే కార్యక్రమంలో 22 దేశాల నుంచి 2000మంది కీబోర్డు వాయిద్యకారులు పాల్గొని గంటసేపు ఆగకుండా కీ బోర్డును ప్లే చేశారు. వీరిలోప్రతిభ చూపిన 777 మందికి నేడు విజయవాడలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ప్రశంసాపత్రాలు అందజేశారని ఆయన పేర్కొన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు కల్పించడానికి కృషి చేసి సహకరించిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు దండింగి ఆగస్టీన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీకే వల్లభనేని జీవితం అంకితం...



**గుడ్లవల్లేరు: మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంటి కంటే.. .అహిర్నిశలు తెలుగుదేశం పార్టీ బలోపేతానికే స్వర్గీయ వల్లభనేని బాబూరావు తన జీవితాన్ని అంకితం చేశారు. పేదల మనిషిగా బాబూరావుకు పేరుంది. గుడివాడ నియోజకవర్గంలో ఇప్పటికీ గుడ్లవల్లేరుకు తెలుగుదేశం కంచుకోటగా పేరుందంటే ఆనాటి వల్లభనేని అన్ని వర్గాలతో సఖ్యతగా ఉండటంతోనే ఆ పునాది పడిందనే చెప్పాలి. ఆనాడు బాబూరావు ప్రజానీకంలో తీసుకొచ్చిన ఆ బలమే ఈనాటికీ తెలుగు దేశం పార్టీకి గుడివాడ నియోజకవర్గానికి గుడ్లవల్లేరు గుండె కాయగా నిలిచింది. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించేటపుడు వందమంది ముఖ్య నాయకుల్లో వల్లభనేని బాబూరావు ఒకరనే చెప్పాలి. నాదెండ్ల భాస్కరరావు నందమూరి తారక రామారావును ముఖ్యమంత్రి నుంచి పదవీ వీచ్యుతుడిని చేస్తున్న తరుణంలో దానిని అడ్డుకునేందుకు వల్లభనేని బాబూరావు పాత్ర ఎనలేనిది. కరీంనగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలను వల్లభనేనికి చంద్రబాబు అప్పగించి రామకష్ణ స్టూడియోకు పంపించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో బాబూరావు మధుర జ్ఞాపకాలెన్నో ఉన్నాయి. ఎన్టీఆర్ ఆదేశాల మేరకు 1985లో మూడవ సారి మహానాడులో విజయవాడలో వల్లభనేని నిర్వహించారు. 1987లో జెడ్పీ చైర్మన్‌గా స్వర్గీయ పిన్నమనేని కోటేశ్వరరావుపై స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు వల్లభనేని. సినీ హీరో బాలకష్ణతో జెడ్పీ ఎన్నికల్లో అవనిగడ్డలో కూలిన స్టేజ్ ప్రమాదంలో బాబూరావుకు కాలు విరిగింది. ఆ విరిగిన కాలుతోనే ఆనాడు ఆయన జీపుపై కూర్చొని ఉమ్మడి కష్ణాజిల్లా అంతా తిరిగి ప్రచారం చేశారంటే ఏ మాత్రం అతిశయోక్తి కాదు. 1988లో బాబూరావుకు రావలసిన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొన్ని కారణాల రీత్యా తొండెపు దశరధ జనార్ధన్‌ను వరించింది. 1988లోనే తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా పదవిని అలంకరించిన వల్లభనేని నాలుగున్నరేళ్ల పాటు ఎనలేని కీర్తిని గడించారు. అదే ఏట మండవ జానకి రామయ్యను తొలిసారిగా విజయ డెయిరీ చైర్మన్‌ను చేసిన ఘనత వల్లభనేనిదే. తనకు ఎన్టీఆర్ విజయ డెయిరీ అవకాశం ఇచ్చినా...మండవకే మద్ధతు పలికి మంచితనానికే మారు పేరుగా నిలిచారు. 1989లో ఎమ్మెల్యేగా పిన్నమనేని వెంకటేశ్వరరావుపై పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమిని చూశారు. 1989లోనే జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా పని చేసి ఎన్నో నూతన పాలసీలతో ఆ రంగాన్ని అభివద్ధి పథంలో ఉరకలు వేయించిన ఘనత బాబూరావుకే దక్కుతుంది. గతంలో పుస్తకాలు లేని ఖాళీగా ఉండే గ్రంధాలయాలతో చైర్మన్లు కమీషన్లకు కక్కుర్తి పడితే...వాటిన్నంటినీ బాబూరావు తోసిపుచ్చారు. గ్రంధాలయాల్లో మెండుగా పుస్తకాలు కొని వాటిని విజ్ఞాన బాంఢాగారాలుగా తీర్చి దిద్ది పాఠకుల మన్ననలను వల్లభనేని చూరగొన్నారు. ఇటీవల వల్లభనేని మతికి ఒకరోజు ముందుగా అస్వస్థతతో ఉన్న వల్లభనేనిని గుడ్లవల్లేరులోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు.

## పట్టణ ఆర్థికాభివృద్ధి లో నూతన ఒరవడి



**ఇబ్రహీంపట్నం, మే 13(వార్తా ప్రభ ప్రతినిధి):**పట్టణాభివృద్ధికి కొత్త దిశానిర్దేశంగా, మహిళా సాధికారతకు శక్తివంతమైన వేదికగా, యువత ఉపాధికి బలమైన పునాదిగా ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల అభివృద్ధి పథకం చేయూతని తెలిపారు జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు మరియు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. కొండపల్లి,ఇబ్రహీంపట్నం లో ఏర్పాటు చేసిన ఆధునిక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను కొండపల్లి పురపాలక మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తో కలిసి వారు బుధవారం ప్రారంభించారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనిట్ అనేది కేవలం ఒక పరిశ్రమ కాదు ఇది పట్టణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి, మహిళలకు స్వయం ఉపాధి, యువతకు ఉపాధి అవకాశాలు, స్థానిక వ్యాపార వృద్ధికి శక్తివంతమైన కేంద్రమని తెలిపారు. అభివృద్ధి అంటే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడటం ఆ దిశగా ఈ యూనిట్ ఒక బలమైన అడుగు అని అన్నారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పాతూరి మురళీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పీఎం ఎఫ్ఎంఈ పథకం పట్టణ ప్రాంతాల్లో సూక్ష్మ ఆహార పరిశ్రమలకు స్వర్ణయుగం తీసుకొచ్చిందని,స్థానిక ఉత్పత్తులకు విలువ జోడించి పెద్ద మార్కెట్లకు తీసుకెళ్లే అవకాశాన్ని ఈ యూనిట్ కల్పిస్తుందని,మహిళలు, యువత, చిన్న వ్యాపారవేత్తలకు ఇది మహత్తర అవకాశ వేదికని స్పష్టం చేశారు. ఆధునిక యంత్రాంగంతో ప్రారంభమైన ఈ యూనిట్ పట్టణ ప్రాంత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే కాకుండా, స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ, చిన్న వ్యాపారాలకు పురోగతి, మహిళా సంఘాలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ ఈ యూనిట్ ముందుకు సాగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు,హ,పులి దాస్,ఎర్రం శెట్టి నాని,కొత్త పల్లి ప్రకాష్, హైదర్, సుధారాణి, రీటా, ఆర్పీ పులి శ్యామల,ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఉద్యోగాల వారధి మన కె.వి.ఆర్ అకాడమీ

**- కరస్పాండెంట్ కే వెంకటేశ్వరరావు (కె.వి.ఆర్)**



**విస్సన్నపేట మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో జాస్పర్ ఓవర్సీస్ కెవిఆర్ ఎడ్యుకేషన్ అకాడమీ ఆధ్వర్యంలో విదేశీ విద్య మరియు ఉద్యోగ మేళా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ కరస్పాండెంట్ కె.వి.ఆర్ మీడియా సమావేశం తెలియజేశారు. బుధవారం జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో ఇండియన్ కరెన్సీ కి సమానంగా 1,20,000 రూపాయల నుండి మూడు లక్షల రూపాయల వరకు పదిమంది దరఖాస్తుదారులకు ఆఫర్లు ఇచ్చారన్నారు. నూతన విద్యా సంవత్సరంలో కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీ నందు చదివిన స్టూడెంట్స్ అత్యున్నత స్థాయి మంచిర్యాంకులు సాధించారని మహిళా క్యాంపస్ ని కూడా ప్రత్యేక వసతులతో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. బస్సు సౌకర్యం హాస్టల్ సౌకర్యం ఉన్నదన్నారు. కెవిఆర్ సంస్థను నమ్మి చదువుకునేందుకు విద్యార్థినీ విద్యార్థులను పంపిన తల్లితండ్రుల కలలు సాకారం కావడంతో వారందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు అని చెప్పారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అడ్మిషన్ల కోసం సంప్రదించవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు. 82 47 24 0 196 నెంబర్ కు సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

## బస్ స్టేషన్లలో ప్రయాణికులకు మెరుగైన వసతుల కల్పన

**- కే. వెంకటేశ్వర్లు**



**హనుమాన్ జంక్షన్, మే 13(వార్తాప్రభ)**కృష్ణాజిల్లా ప్రజారవాణాధి కారి కె .వెంకటేశ్వర్లు బుధవారం ఉంగుటూరు , హనుమాన్ జంక్షన్ బస్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యం కోసం అన్ని బస్ స్టేషన్లలో వసతులను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికుల కోసం రక్షిత మంచినీరు,పరిశుభ్రమైన టాయిలెట్లు , కూర్చోవడానికి బెంచీలు , ఫ్యాన్లు ,తడి చెత్త ,పొడి చెత్త వేరుగా వేయడానికి డస్ట్ బిన్ లు టైం టేబుల్ బోర్డు ,సమాచార కేంద్రంలో కంట్రోలర్ను ఏర్పాటు చేసి బస్సుల రాకపోకలను ప్రయాణికులకు అనౌన్స్మెంట్ ద్వారా తెలియజేస్తున్నట్లు తెలిపారు. బస్ స్టేషన్ యార్డును ఎప్పుడు పరిశు భ్రంగా ఉంచుతున్నట్లు తెలిపారు. ఆయన సిబ్బందితో బస్సులను అన్నీ స్టేజిలలో ఆపి ప్రయాణికులు ఎక్కించు కోవడం అలాగే వారు కోరిన చోట దించవలసిందిగా తెలియజేసారు. ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూడవలసినదిగా ఆయన సిబ్బందికి తెలియజేసినారు. ప్రతి ఒక్కరూ ప్రయాణికుల సౌకర్యమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం డిపో మేనేజరు శివాజీ, సూపరైజర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యువత ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు..

● వేసవిలో పాదచారుల దాహార్తి తీర్చేందుకు లోయ విజయ్ నేతృత్వంలో ఉచిత మజ్జిగ చలివేంద్రం..



**గుడివాడ,మే 13 (వార్తాప్రభ) :** తెలుగు యువత ఆధ్వర్యంలో లోయ విజయ్ యాదవ్ నేతృత్వంలో నాగవరప్పాడు వంతెన వద్ద వేసవికాలం పాదచర్ల దాహార్తి తీర్చేందుకు గాను మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మజ్జిగ చలివేంద్రాన్ని టిడిపి పట్టణ అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ తెలుగు యువత ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. రానున్న రోజుల్లో కూడా తెలుగు యువత ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లోయ శివాజీ, నెరుసు కాశీ, లోయ విజయ్, దొండపాటి మహేష్, అట్లూరి శశి, వేసుపోగు ఇమ్మానియేల్, లోయ గిరిధర్, కొలుసు సతీష్, గొర్ల శ్రీలక్ష్మి, కొలుసు కృష్ణారావు, వెంకటేశ్వరరావు, వేసుపోగు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్‌లో పడిన గేదెను రక్షించిన అగ్నిమాపక సిబ్బంది



**గుడివాడ,మే 13 (వార్తాప్రభ) :** గుడివాడ అగ్నిమాపక శాఖ సిబ్బంది వేగంగా స్పందించి డ్రైనేజీలో పడిపోయిన గేదెను సురక్షితంగా రక్షించారు. బుధవారం ఉదయం గుడివాడ బైపాస్ రోడ్ లోని కేకేఆర్ గౌతమ్ స్కూల్ ఎదురుగా ఉన్న డ్రైనేజీలో ఒక గేదె పడిపోవడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని తాళ్ల సహాయంతో గేదెను జాగ్రత్తగా బయటకు తీశారు. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం, గత ఐదు సంవత్సరాల్లో డ్రైనేజీలు మరియు ఊబుల్లో పడిపోయిన సుమారు 100 పశువులను విజయవంతంగా రక్షించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు సూచిస్తూ పశువులను నిర్లక్ష్యంగా రోడ్లపై వదిలేయడం వల్ల వాటి ప్రాణాలకు మాత్రమే కాకుండా వాహనదారులు, పాదచారులకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి పశువుల యజమానులు బాధ్యతగా వ్యవహరించి వాటిని సురక్షితంగా కట్టడి చేయాలని కోరారు.

## పేద విద్యార్థులకు ఉన్నత వర్గాల ఆదరణ అవసరం...



**గుడ్లవల్లేరు,మే 13 (వార్తాప్రభ) :** విద్యలో తమ ప్రతిభను చాటుతున్న పేద విద్యార్థులకు ఉన్నత వర్గాల నుంచి ఆదరణ ఎంతో అవసరమని వడ్లమన్నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జి.రమేష్ పిలుపునిచ్చారు. టెన్త్‌లో 500 పైబడి మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు దాతలు, వేమవరానికి చెందిన పూర్వ విద్యార్థులు అబ్దుల్ నజీర్ బ్రదర్స్ కాలేజీ బ్యాగ్స్‌ను అందించారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ రమేష్ చేతుల మీదుగా చేపట్టారు. నజీర్ బ్రదర్స్ చేస్తున్న సామాజిక సేవలు పలువురు ఉన్నత వర్గాలకు ఆదర్శంగా నిలుస్తున్నట్లు చైర్మన్ రమేష్ కొనియాడారు.

## వల్లభనేనికి మాజీ మంత్రి దేవినేని ఘన నివాళులు...



**గుడ్లవల్లేరు,మే 13 (వార్తాప్రభ) :** జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ వల్లభనేని బాబూరావు ఇటీవల మది చెందారు. బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఘన నివాళులర్పించారుఅనంతరం వల్లభనేని కుమారుడు కుమార్‌తో పాటు కుటుంబ సభ్యుల్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు పోలవరపు వెంకట్రావు, గుడ్లవల్లేరు ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, అర్బన్‌బ్యాంక్ మాజీ డైరెక్టర్ పొట్లూరి శ్రీవెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ఉదయం గుడివాడ -29 వ వార్డు బేతవోలులో సోమిశెట్టి నాగార్జున కి చెందిన ఎస్ వి ఫ్రెష్ చికెన్ సెంటర్ గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండి వ్యాపారం విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొట్టె శివ, కంచనపల్లి సుబ్రహ్మణ్యం, శేషం మురళీకృష్ణ, గంధం బాబురావు, చంద్రశేఖర్, కె.శివరామకృష్ణ, ఎస్.రామచంద్రరావు, కె. నాగేశ్వరావు, బోయిన చంటి, చీకటి సూర్యనారాయణ, మజ్జి శ్రీనివాసరావు, సాయన రాజేష్, సుంకర వెంకట్, షేక్ నాగూర్ బాషా, షేక్ మీరా షరీఫ్, లోయ రాజా, వెంకటేష్, తోట జగదీష్, వీర మహిళ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,మే 13 (వార్తాప్రభ) :**

# ఘనంగా జర్నలిస్టు నేత మత్తి శ్రీకాంత్ కుమార్తె జాహ్నవి నిశ్చయ తాంబూలాల వేడుక

● జాహ్నవి-రాఘవేంద్రాలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు





**గుడివాడ,మే 13 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణాజిల్లా జర్నలిస్టుల సంఘ అధ్యక్షుడు, అక్రిడేషన్ కమిటీ సభ్యుడు మత్తి శ్రీకాంత్ కుమార్తె జాహ్నవి నిశ్చయ తాంబూలాల వేడుక గుడివాడ ఆంజనేయ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఆత్మీయుల మధ్య ఘనంగా జరిగింది. దశాబ్దాలుగా జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, ఎంతోమంది జర్నలిస్టులకు మార్గదర్శిగా నిలిచిన శ్రీకాంత్ కుమార్తె నిశ్చితార్థం కొద్దిమంది సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా జరిగింది.జాహ్నవి-రాఘవేంద్రాలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, ఆర్డీవో బాలసుబ్రమణ్యం, సీఐలు కొండపల్లి శ్రీనివాస్, ఎల్. రమేష్, జర్నలిస్టు సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, ఐఎంఏ నాయకులు డాక్టర్ పాలడుగు వెంకటరావు, లింగం నాగేంద్ర నాథ్, సీనియర్ టీడీపీ నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ తదితర ప్రముఖులు అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మత్తి శ్రీకాంత్ మాట్లాడుతూ, "కుమార్తె నిశ్చితార్థం ఆత్మీయుల మధ్య నిరాడంబరంగా జరుపుకున్నామన్నారు. వివాహ మహోత్సవాన్ని మాత్రం జర్నలిస్టు మిత్రులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులందరి సమక్షంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. త్వరలోనే వివాహ తేదీ ప్రకటిస్తామని ,వధూవరులు జాహ్నవి, రాఘవేంద్రలతో పాటు ఇరు కుటుంబాల సభ్యులందరిపై మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను" అని శ్రీకాంత్ అన్నారు. దశాబ్దాల పాటు జర్నలిజం వృత్తికి, జర్నలిస్టుల సంక్షేమానికి అంకితభావంతో సేవలందించిన శ్రీకాంత్ ఇంట శుభకార్యం జరగడం పట్ల పలువురు ప్రముఖులు, జర్నలిస్టు సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - ఏడిఎఫ్ఓ ఆంజనేయులు



**గుడివాడ,మే 13 (వార్తాప్రభ) :** అగ్ని ప్రమాదాలు వేసవికాలంలోనే జరుగుతాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి (ఏడిఎఫ్ఓ) జి. ఆంజనేయులు సూచించారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే 101 టోల్ ఫ్రీ నంబర్ లేదా 08674-242299కు సంప్రదించాలన్నారు. పట్టణంలోని శ్రీరామ్ నర్సింగ్ హోమ్ మరియు ఉమా చిల్డ్రన్స్ హాస్పిటల్ నందు గుడివాడ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు మరియు మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు అధికంగా సంభవించే అవకాశాలు ఉండటంతో హాస్పిటల్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో రోగులను భయాందోళనకు గురి కాకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాన్ని వివరించారు. అగ్ని ప్రమాదాల సమయంలో పొగ వల్ల శ్వాస సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉన్నందున, తడిచేసిన గుడ్డతో ముక్కు, నోరు కప్పుకుని కిందికి వంగి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫైర్ హైడ్రెంట్ల వినియోగంపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. హాస్పిటల్‌లలో ఏసీలు, జనరేటర్లు, విద్యుత్ వైరింగ్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది, హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో కార్యకర్తకు అండగా జనసేన పార్టీ - రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్

● జనసేన పార్టీ సీనియర్ నాయకులు సీతాల రామకృష్ణ, సీతాల సుభాషిని దంపతులను పరామర్శించిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, నియోజకవర్గ నాయకులు సందు పవన్..



**గుడివాడ,మే 13 (వార్తాప్రభ) :** స్థానిక 30వ వార్డు జనసేన పార్టీ సీనియర్ నాయకులు శీతాల రామకృష్ణ తండ్రి ఇటీవల అనారోగ్య కారణంతో చనిపోయారని స్థానిక నాయకులు ద్వారా తెలుసుకుని ధనియాలపేట లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మండలి రాజేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి గుడివాడలో పార్టీ అభ్యున్నతి కోసం రామకృష్ణ, సుభాషిని దంపతులు ఎంతగానో కృషి చేస్తున్నారని, వారి కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి శివశంకర్, మచిలీపట్నం జనసేన పార్టీ నాయకులు కొరియర్ శీను, గుడివాడ పట్టణ నాయకులు పంచకర్ల అమర్, కోన కేశవ్ , కోయిలపు రాము, గాడి కిరణ్, కొల్లూరి కిరణ్, బురిడీ శాంతి నాయుడు, వంగలపూడి రాము, గడ్డం శ్రీను, కందికొండ దుర్గ, వాసా నవీన్, మోగసాల ఆదినారాయణ, నిల సాయి కృష్ణ, పెన్నేరు శేఖర్, కోలా రాజు, కె దొరబాబు, రచపోతుల శివ, షేక్ రబ్బానీ, వీర మహిళలు జుజ్జువరపు ప్రశాంతి, జెడిమేను కనకదుర్గ, వడ్డే కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ధరలు తగ్గించకపోతే అక్వా రైతులు ఉద్యమబాట పట్టాల్సి ఉంటుంది

-విలేకర్ల సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు



**పెడన,మే 13 (వార్తాప్రభ) :** రొయ్యలు, చేపల మేతలతో పాటు ఫౌల్ట్రీ ఫాంకు సంబంధించిన మేతలను ఇష్టానుసారంగా కంపెనీలు ఒకరిని చూసి ఒకరు పెంచేశారని, పెంచిన ధరలను తగ్గించకపోతే మాత్రం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఉద్యమబాట పట్టాల్సి ఉంటుందని పెడన ఆక్వా రైతు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గరికపాటి రామానాయుడు హెచ్చరించారు. బుధవారం సాయంత్రం పెడన వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రైతు విభాగం నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ అప్పడా ప్రభుత్వాన్ని సంప్రదించకుండా ఇష్టానుసారంగా ధరలను పెంచడం పట్ల అనుమానాలు వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి నియంత్రణ లేకపోవడం వల్లే ఈ ధరలు పెంచారని, పెంచిన ధరల విషయంలో రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ జూమ్‌మీటింగ్ ఏర్పాటు చేసి పెంచిన ధరలను నిలుపుదల చేయాలని చెప్పడం జరిగిందని అని అన్నట్లు మీడియాలలో వార్తలు వచ్చాయన్నారు. ఆయన మాటలను, ఆదేశాలను ఆయా కంపెనీలు పెడచెవిన పెట్టి పెంచిన ధరలకే రొయ్యల మేతలను విక్రయించారని ధ్వజమెత్తారు. మంత్రి మాటలు, ఆదేశాలు నీటి మూటలే అయ్యాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి పెంచిన ధరలను తగ్గించకపోతే మాత్రం కృష్ణాజిల్లా నుంచి ఆక్వా రైతాంగం ఉద్యమబాట పట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. మత్స్యకారుల సామాజిక వర్గానికి చెందిన జిల్లా మంత్రి కూడా స్పందించి తక్షణం పెంచిన ధరలు విషయంలో సానుకూలంగా స్పందించి వాటిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు తిరుమాని శ్రీనివాసరావు మాట్లాడుతూ టన్నుకు రూ.8వేలు నుంచి రూ.10,500 వరకు పెంచడం వల్ల ఆక్వా రైతు మరింత తీవ్రంగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఆక్వా రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని చంద్రబాబునాయుడు సర్కారు తీసుకువస్తుందని ధ్వజమెత్తారు. పెంచిన ధరలను తగ్గించి పాత ధరలనే కొనసాగించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేసి ఆక్వా రైతులకు అండగా నిలబడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆక్వా రైతులు, వైఎస్సార్‌సీపీ బంటుమిల్లి మండల అధ్యక్షుడు ముత్యాల నాగేశ్వరరావు బొమ్మిడి నాగార్జున వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల నాయకులు లోయ ఆంజనేయులు, పటమట జగన్మోహనరావు, వీణం భాను తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఏపీ ఏఐఎంఎస్ యాప్ అవగాహన కల్పించాలి



-వ్యవసాయ శాఖ ఎడి శశికళ

**విస్సన్నపేట,మే 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో చెరువులో విత్తనాలు డీలర్లతో వ్యవసాయ శాఖ ఏడి శశికళ సమావేశమై రైతన్నలకు ఏపీ ఏఐఎంఎస్ యాప్ పట్ల అవగాహన కల్పించాలని చెప్పారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్క రైతు యాప్ తమ సెల్ ఫోన్ నందు ఇన్స్టాల్ చేయించి ఈక్రాప్ అనుసంధానంతో నానో యూరియా నానో డిఏపి తదితరాలు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఏపీ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మానిటరింగ్ సిస్టం ద్వారా రైతన్నలకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో టిప్పు సుల్తాన్ పాల్గొన్నారు.

## తారకరామా వాకర్స్ క్లబ్ వారిచే చల్లని మజ్జిగ పంపిణీ..



**గుడివాడ,మే 13 (వార్తాప్రభ) :** స్థానిక టెలిఫోన్ ఎక్స్చేంజ్ వద్ద తారకరామా వాకర్స్ క్లబ్, గుడివాడ ఆధ్వర్యంలో బుధవారం చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం గంగాధర్ రావు విచ్చేశారు. ఈ సందర్భంగా వితరణ దాత గంట మంజుబాబు (బుజ్జి బాబు) 60వ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గౌరవసభ్యులు రాజులపాటి రవి ప్రసాద్ మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. ఎండల తీవ్రత దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు క్లబ్ తరపున ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అతిథులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుట్టి సతీష్ బాబు, తమ్మినేని రామ్మోహనరావు, సముద్రాల వెంకటేశ్వరరావు, కారిచర్ల గణేష్, బేతవోలు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలుగు మహిళా వాకర్స్ అధ్యక్షురాలు శ్రీమతి యార్లగడ్డ సుధారాణి, చల్లా ఈశ్వరి మరియు ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారని కార్యదర్శి గరికపాటి సాంబశివరావు తెలిపారు.

## నాగిరెడ్డి త్రిషూల్ పుట్టినరోజు సందర్బంగా చల్లని మజ్జిగ పంపిణీ..




**గుడివాడ,మే 13 (వార్తాప్రభ) :** బుధవారం ఉదయం ఐ లవ్ గుడివాడ పాయింట్, ఓవర్ బ్రిడ్జి వద్ద ప్రయాణికులకు, బాటసారులకు ఉచిత చల్లని మజ్జిగ పంపిణీ బేతవోలు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204 కృష్ణాజిల్లా గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు ప్రారంభించి, వేసవిలో తాపాన్ని, వడదెబ్బను నివారించుకోవడానికి దాహం ఉన్నా లేకపోయినా మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, లెమన్ వాటర్ తీసుకుంటూ ఉండాలని వీలైనంతవరకు మధ్యాహ్నం 12 గంటల నుంచి నాలుగు గంటల వరకు ఎండలో తిరగకుండా ఉండాలని, మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో ముందుకు వస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బేతవోలు వాకర్స్ అధ్యక్షుడు సానా భోగేశ్వరరావు, కార్యదర్శి కంచరపల్లి నాగేశ్వరరావు, కోశాధికారి సూర్యం, కుటుంబయ్య, నాగేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం మహిళా వాకర్స్ అధ్యక్షురాలు జెవివి కుమారి, కార్యదర్శి ప్రసన్నాంబ, కూరాకుల శ్రీ విష్ణు తదితరు మిత్రులు పాల్గొని జయప్రదం చేశారు.

## పిట్ట పోరు పిట్ట పోరు పిల్లి తీర్చేనా?



**విస్సన్నపేట,మే 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో విస్సన్నపేట గ్రామపంచాయతీ తో పాటు పుట్రేల, కొండ పర్వ,తాత కుంట్ల, కలగర, వేమిరెడ్డిపల్లి, కొర్లమండ, చంద్రుపట్ల, చంద్రుపట్ల ఎల్లి తదితర గ్రామ పంచాయతీలు వైసిపి విజయం సాధించడం జరిగింది. నరసాపురం మారేమండ తెల్లదేవరపల్లి గ్రామాలు టిడిపి కైవసం చేసుకోవడం సర్వత్రా తెలిసిందే. రాబోయే ఎన్నికలలో ప్రస్తుతం ఉన్న రాజకీయ సామాజిక పరిస్థితులను బట్టి ఇటు గ్రామపంచాయతీలో అటు మండల ప్రజా పరిషత్, జడ్పిటిసి స్థానాలు సమిష్టి కృషితో ఓట్లు చీలకుండా ప్రతి ఒక్క ఓటును ఒడిసి పట్టుకునేందుకు ఏ రాజకీయ పార్టీ ముందడుగు వేస్తుందో ఆ రాజకీయ పార్టీ సంపూర్ణ విజయాలను సాధించే పరిస్థితి ఉంటుందని తెలుస్తోంది. అదే సమయంలో ఐక్యతగా లేని చోట పిట్ట పోరు పిట్ట పోరు పిల్లి తీర్చింది అన్న సామెతగా ఎదురు పోటీ చేసే పార్టీ విజయాన్ని తన్నుకు పోయే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అనుకుంటున్నారు.

## పిల్లల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం

● ఎన్టీఆర్ జిల్లాలో 50 సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్ క్యాంపుల నిర్వహణ

● పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,మే 13 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న 50 సమ్మర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోచింగ్ క్యాంపులకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. మే 1 నుంచి 31 వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 27 క్రీడా విభాగాల్లో ఈ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. జిల్లాలోని యువత, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని క్యాంపుల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.కోటేశ్వరరావు, డీఈవో ఎల్.చంద్రకళ, జిల్లా యువజన సంక్షేమ అధికారి డాక్టర్ కొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల 'డ్రామా'.. కబ్జాదారుల 'హంగామా'

## జగద్గిరిగుట్టలో కూల్చివేతల పేరుతో రెవెన్యూ అధికారుల కాలయాపన!










**జగద్గిరిగుట్ట,మే 13 (వార్తాప్రభ) :** ప్రభుత్వ భూమి ఆక్రమణపై వార్తా పత్రికల్లో కథనాలు వెల్లువెత్తడంతో ఎట్టకేలకు స్పందించిన రెవెన్యూ యంత్రాంగం, క్షేత్రస్థాయిలో చేసిన పని చూసి స్థానికులు విస్తుపోతున్నారు. అక్రమ నిర్మాణాన్ని కూల్చడానికి వెళ్లి, కబ్జాదారుల ఒత్తిడికి తలొగ్గి, అసలు నిర్మాణాన్ని వదిలేసి పక్కనే ఉన్న బేస్మెంట్‌ను తొలగించి 'మమ' అనిపించుకోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇది అధికారుల చిత్తశుద్ధా లేక కబ్జాదారులతో కుమ్మక్కై ఆడుతున్న నాటకమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**వార్తల్లో వచ్చింది ఒకటి.. అధికారులు కూల్చింది మరొకటి!..** సర్వే నంబర్ 348/1 లోని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా గదులు, వంటశాల నిర్మిస్తున్నారని ఆధారాలతో సహా వార్తలు ప్రచురితమయ్యాయి. దీనిపై చర్యలు తీసుకోవడానికి బుధవారం జెసిబితో వెళ్లిన అధికారులకు కబ్జాదారుల నుండి అడ్డంకులు ఎదురయ్యాయి. అయితే, చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సింది పోయి, భయపడి వెనుదిరగడం చర్చనీయాంశంగా మారింది. అసలు నిర్మాణం అలాగే ఉంచి, కేవలం పక్కనే ఉన్న ఒక పునాదిని (బేస్మెంట్) పడగొట్టి చేతులు దులుపుకోవడం అధికారుల ద్వంద్వ నీతికి నిదర్శనంగా నిలుస్తోంది.

**ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కనుసన్నల్లోనే అంతా..?.** ఈ మొత్తం వ్యవహారం వెనుక రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కీలకంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సదరు ఉద్యోగి కబ్జాదారులకు ముందస్తు సమాచారం ఇస్తూ, అధికారుల దృష్టిని మళ్లించేలా నాటకమాడిస్తున్నట్లు సమాచారం. అధికారుల పర్యవేక్షణ లోపంతో సదరు ఉద్యోగి ఆడిస్తున్న ఈ నాటకంలో ఉన్నతాధికారులు సైతం బలిపశువులవుతున్నారనే వాదన వినిపిస్తోంది.

**అధికారులకు భయమా.. భక్యా?..** ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన అధికారులు కబ్జాదారులు అడ్డుకోగానే వెనుతిరగడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**క్రిమినల్ కేసులు ఏవి?:** విధి నిర్వహణలో ఉన్న అధికారులను అడ్డుకున్న వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలి. కానీ అధికారులు ఆ దిశగా ఎందుకు అడుగులు వేయడం లేదు?

**సక్రమమా.. అక్రమమా?:** కూల్చింది అక్రమమైతే, వదిలేసిన నిర్మాణం సక్రమమా? అని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**ఇప్పుడైనా కళ్లు తెరుస్తారా?..** జగద్గిరిగుట్టలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టుకున్న ఆ నిర్మాణాన్ని పూర్తిగా నేలమట్టం చేసే వరకు తమ పోరాటం ఆగదని స్థానికులు హెచ్చరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన జరిపి, ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని కోరుతున్నారు. కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉత్తమ ప్రతిభావంతులైన జర్నలిస్టులకు అవార్డులు




**విజయవాడ, మే 13 (వార్తాప్రభ) :** జర్నలిజం రంగంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన మీడియా ప్రతినిధులు 2025-26సంవత్సరానికి గాను అవార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ అన్నారు. స్థానిక మీడియా అకాడమీ కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ తో కలిసి బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవార్డుల ఎంపిక, ప్రదానం కోసం మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఛైర్మన్ గా నలుగురు సభ్యులతో కూడిన కమిటీ ని ప్రభుత్వం నియమించిందని ఆయన వెల్లడించారు. ఇండియా టుడే పూర్వ ఎడిటర్ ఏ.ఏ.వి. ప్రసాద్, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రొ.డి.వి.ఆర్. మూర్తి, రిటైర్డ్ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్యన్నారాయణ మ్మూర్తి సభ్యులుగాను, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ మెంబర్ కన్వీనర్ గాను వ్యవహరిస్తారన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో జారీ అయిన ఉత్తరువుల ప్రకారం 12 అవార్డులను ఇవ్వనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. వీటిలో కొన్నింటిని కమిటీ విచక్షణ తో, మరి కొన్నిటిని దరఖాస్తులు కోరి అర్హులైన వారిని ఎంపిక చేస్తామన్నారు. లైఫ్ టైం అఛీవ్ మెంటు అవార్డుకు రూ. 3 లక్షలు, ఉత్తమ జర్నలిస్టు, ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డులకు రూ. 2 లక్షలు చొప్పున, మిగిలిన అవార్డులకు రూ 1 లక్ష చొప్పున ప్రైజ్ మని ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయా అవార్డులకు అర్హతలు, దరఖాస్తుకు చివరి తేదీ లను తెలుపుతూ ప్రకటన విడుదల చేయడం జరుగుతుందన్నారు. జర్నలిస్టుల అవార్డులకు సంబంధించి కనీస అనుభవం మాత్రమే పేర్కొనడం జరిగిందని, దానికి, అక్రిడేషన్లకు సంబంధం లేదని ఛైర్మన్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ మాట్లాడుతూ జర్నలిస్టుల అవార్డులు ప్రతి యేటా ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. 2017 తరువాత మళ్ళీ 2025-26 సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ కనపరిచిన జర్నలిస్టులకు అవార్డులు ఇచ్చే సాంప్రదాయాన్ని ప్రభుత్వం పునరుద్ధరించిందని ఆయన తెలిపారు. ఒక వారం రోజుల్లో అవార్డులకు సంబంధించిన ప్రకటనను విడుదల చేసి, అవార్డులకు అర్హులైన జర్నలిస్టులను గుర్తించి జులై నెల లో అవార్డుల ప్రదానం జరిగే లా కృషి చేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. పాత్రికే యుల సమావేశంలో సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ వి. మణి రాం, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ ఐ. సూర్య చంద్ర రావు, డిప్యూటీ డైరెక్టర్ డి. రమేష్, సి.ఆర్. మీడియా అకాడమీ మేనేజర్ ఎం.భాస్కర నారాయణ విజయవాడ రాష్ట్ర సమాచార కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.వి. మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

# పెడన ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి




**పెడన,మే 13 (వార్తాప్రభ) :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజి బుధవారం మధ్యాహ్నం పెడన పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా సందర్శించి పలు వసతులను పరిశీలించారు. ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, పరిశుభ్రత, తాగునీటి వసతులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని మరుగుదొడ్లను సందర్శించిన కలెక్టర్ పరిశుభ్రతను పరిశీలించడంతో పాటు నీటి సరఫరా సక్రమంగా జరుగుతోందా లేదా అన్న విషయాన్ని స్వయంగా పరిశీలించారు. నిర్వహణ సంతృప్తికరంగా ఉందని పేర్కొంటూ పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని అధికారులకు సూచించారు. అనంతరం తాగునీటి సౌకర్యాన్ని పరిశీలించిన ఆయన, ప్రయాణికులకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన తాగునీరు అందించాలని ఆదేశించారు. సమీపంలో మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పరిశీలించి, అక్కడ ఉన్న నీటి కుండలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. బస్టాండ్‌లో రెండో పూట నుంచి ఎండ నేరుగా పడుతూ ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించిన కలెక్టర్, అక్కడ వారికి నీడ కల్పించేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే తడి, పొడి చెత్త కోసం ఏర్పాటు చేసిన చెత్తబుట్టలు, బస్సుల రాకపోకల వివరాల పోస్టర్లను పరిశీలించారు. బస్టాండ్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుతూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మచిలీపట్నం డిపో మేనేజర్ టి పెద్దిరాజు తదితరులు ఉన్నారు.

# పదవీవిరమణ పొందినా ప్రజాసేవలో రాణించాలి

### -విశ్రాంత ఆర్ ఐ కృష్ణమోహన్ కు ఘనసన్మానం



**చల్లపల్లి/అవనిగడ్డ,మే 13 (వార్తాప్రభ) :** పదవీ విరమణ పొందినా ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ ప్రజాసేవలో రాణించాలని అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి. సాయిబాబు ఆకాంక్షించారు. చల్లపల్లి ఆర్‌ఐగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఘంటసాల కృష్ణమోహన్ కు స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో బుధవారం మధ్యాహ్నం అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్యేక అధికారి సాయిబాబు మాట్లాడుతూ, 18 సంవత్సరాలుగా చల్లపల్లి మండలంలో వీఆర్వో, సీనియర్ అసిస్టెంట్, ఆర్ ఐ గా పనిచేసి పదవీవిరమణ చేసిన కృష్ణమోహన్ భవిష్యత్తులోనూ ఉద్యోగులకు మార్గదర్శకంగా ఉండాలనీ, ప్రజలకు తనవంతు సహాయం చేయాలని కోరారు. జర్నలిస్టుగా, ప్రభుత్వ ఉద్యోగిగా కృష్ణమోహన్ సేవలను అతిథులు తెలియచేశారు. డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తహసీల్దార్లు డి.వనజాక్షి, ఎం.హరనాథ్, పీడీఎస్ డీటీ శ్రీనివాసరావు, విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు తదితరులు ప్రసంగించగా, డీటీలు శ్రీలత, నీలిమ, సర్వేయర్ వల్లీపుష్ప, వీఆర్వో సంఘ నేతలు ఎం. ప్రశాంత్, పి.కిరణ్ కుమార్ లతోపాటు వీఆర్వోలు, కార్యాలయ అధికారులు, సర్వేయర్లు, వీఆర్ఎలు, డీలర్లు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని కృష్ణమోహన్ దంపతులను ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వం నష్ట నివారణా చర్యలు చేపట్టాలి...



**గుడ్లవల్లేరు,మే 13 (వార్తాప్రభ) :** డ్రాప్ అవుట్స్ బాక్సుల్లోకి మార్పులు చేయటంలో ప్రభుత్వం నష్ట నివారణా చర్యలు చేపట్టాలని గుడ్లవల్లేరు ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి కోరారు. ఈ విషయమై బుధవారం ఆయన గుడివాడ ఉప విద్యాశాఖాధికారి కొండా రవికుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు అన్ ఎయిడెడ్ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల పేర్లను ఆయా స్కూల్ యాజమాన్యాలకు ఏ మాత్రం తెలియపరచకుండా డ్రాపవుట్ బాక్సుల్లోకి మార్పులు చేస్తున్న ట్లు పేర్కొన్నారు. ఈ కారణంగా ఆయా పాఠశాలలను నడుపుతున్న యాజమాన్యాలతో పాటు వాటిల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి మనుగడ కష్టం అవుతుందన్నారు. ఇది అత్యంత విపత్కరమైన క్లిష్ట పరిస్థితులకు దారి తీస్తుందన్నారు. ఈ ప్రమాదాన్ని ప్రభుత్వం తక్షణమే గుర్తించి నష్ట నివారణా చర్యలు తీసుకునే విధంగా సమస్యా పరిష్కారం చేయాలని శ్రీనివాసమూర్తి కోరారు.

# పంచాయతీల ఆదాయాన్ని పెంచేందుకు ఓన్ ఇన్కమ్ సోర్స్ మార్గాలను అన్వేషించండి

- జిల్లా పంచాయతీరాజ్ అధికారి లావణ్య
- జి.కొండూరులో స్వచ్ఛ పథం పనులు పర్యవేక్షించిన డిపివో








**జి.కొండూరు,మే 13 (వార్తాప్రభ) :** గ్రామ పంచాయతీల ఆదాయాన్ని పెంచేందుకు ఓన్ ఇన్కమ్ సోర్స్ మార్గాలను అన్వేషించాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారి లావణ్య కుమారి గ్రామపంచాయతీ కార్యదర్శు లకు సూచించారు. మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలోని కొత్తూరు రోడ్డులో డిప్యూటీ ఎంపీడీవో కృప కుమార్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన 'స్వచ్ఛ పథం'కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ తో కలిసి డిపివో లావణ్య కుమారి పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ' స్వచ్ఛ పథం' కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామపంచాయతీకి ఆదాయ వనరులను సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు ఉన్నట్లయితే వాటిని క్రీడా ప్రాంగణాలు గా మార్చి క్రీడాకారులకు అవసరమైన మౌలి సదుపాయాలను ఏర్పరచడం ద్వారా నెలవారి ఆదాయాన్ని పెంచుకోవచ్చు అని తెలిపారు. ఏం చేస్తే గ్రామం పంచాయతీకి ఆదాయం సమకూరు తుందో వాటిపై దృష్టి సారించాలన్నారు. మండలంలోని వెలగలేరు గ్రామంలో స్వచ్ఛ రథం పొడి చెత్త సేకరణను కూడా జిల్లా పంచాయతీ అధికారి లావణ్య కుమారి పర్యవేక్షించారు. మండలంలోని 22 గ్రామ పంచాయితీల పరిధి లో జరుగుతున్న స్వచ్ఛ పథం పనుల పై డిపీవో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమణదారులు దేవుడు కన్నా గొప్ప వాళ్ళ..?

- కోర్టు ఆదేశాలు ఉన్న ఆక్రమణలను తొలగించకపోవడంలో అంతరార్థం ఏమిటి..?
- కోనేరు పుష్కరిణి పునర్నిర్మాణం కై కదలిరండి
- అధికారులు స్పందించకపోతే హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- శివాలయ కమిటీ ఛైర్మన్ వాసిరెడ్డి మురళి




**నందిగామ,మే 13 (వార్తాప్రభ) :** గత 50 సంవత్సరాల నుండి కోనేరు పుష్కరణి స్థలాన్ని ఆక్రమించుకున్న వారు దేవుడు కన్న గొప్ప వాళ్ళ..? ఆక్రమణదారులను తొలగించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో అధికారులు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో బహిరంగపరచాలని శ్రీ సుఖశామలాంబ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ వాసిరెడ్డి మురళి అధికారులను నిలదీశారు. బుధవారం స్థానిక శివాలయం ఎదుట నందిగామ హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పటు చేశారు. ఈ సమావేశంలో శివాలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ స్థానిక రెవెన్యూ అధికారుల మీద నిప్పులు చెరిగారు. ఆనాడు శ్రీ స్వామివారి తెప్పోత్సవం కోసం 125 సెంట్లు భూమిని ధర్మకర్తలు కోనేరుకై కేటాయిస్తే నేడు అది ఆక్రమణదారుల చెరలో ఉండటం విచారకరమన్నారు. 1.35 కోట్ల ? రూపాయలతో శివాలయాన్ని పునర్నిర్మించుకుంటా ఉంటే కోనేరు పుష్కరిణి స్థలం ఆక్రమణకు గురి అవ్వటం దారుణమన్నారు. ఆలయ తలుపులు మూసుకునే పరిస్థితి రాకమునుపే అధికారులు స్పందించి కోనేరు పుష్కరిణి పునర్నిర్మాణ కొరకై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా మురళి వాసిరెడ్డి డిమాండ్ చేశారు. గత 19 రోజులుగా కోనేరు పుష్కరిణి ఆక్రమణదారుల తొలగింపుకై శాంతియుత మార్గంలో ధర్నాలు చేపడుతుంటే కనీసం స్పందించని అధికారులు తీరుపై వక్తలు తీవ్రంగా విమర్శించారు. హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీని స్పందించని అధికారుల ప్రవర్తన అనుమానాస్పదంగా ఉందని వక్తలు ఆరోపించారు. రెవిన్యూ అధికారులు హైకోర్టు తీర్పును వెంటనే అమలుపరచకపోతే ఉద్యమం తీవ్ర రూపం దాల్చుతుందని ఈ సందర్భంగా వక్తలు అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రముఖ సంఘ సేవకులు పారేపల్లి సాయిబాబా, భారతీయ జనతా పార్టీ నాయకులు తొర్లికొండ సీతారామయ్య, దేవినేని వెంకటరమణ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, పర్యావరణ ప్రేమికులు శ్రీధర్ రామిరెడ్డి, నకిరికంటి నరేష్,పులిపాటి లక్ష్మణరావు,మునగంటి కామేశ్వరరావు, నాగేశ్వరరావు చవట, గింజుపల్లి అనిల్ తదితర హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వీర్ల గోపి & స్వాతి ల వివాహ మహోత్సవం



**గుడివాడ,మే 13 (వార్తాప్రభ) :** కీర్తిశేషులు వీర్ల వెంకటేశ్వర రావు,శ్రీమతి పద్మావతి దంపతుల కుమారుడు చి.గోపి వివాహం కృష్ణా జిల్లా,పెనమలూరు మండలం,కానూరు గ్రామ వాస్తవ్యులు గోరిపర్తి దుర్గారావు శ్రీమతి నాగలక్ష్మి దంపతుల కుమార్తె చి.స్వాతి ల వివాహం 2026 మే 8 న రాత్రి 7-19 ని.లకు విజయవాడ ఇంద్రకీలాద్రిలో కొలువైన శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం లో బంధుమిత్రుల మధ్య వైభవపేతంగా జరిగింది. అనంతరం మే 10 ఆదివారం గుడివాడలోని ఏఎన్ఆర్ కాలేజీ లో రిసెప్షన్ జరగగా అక్కినేని నాగేశ్వరావు కళాశాల పాలకవర్గ సెక్రెటరీ & కరస్పాండెంట్ కాట్రగడ్డ సింహాద్రి అప్పరావు, ట్రెజరర్ పర్వతనేని కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ పి. జి. ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బి.ఎస్.ఎస్. పద్మజ, నర్ర మహేష్, కాజా శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఆరిగా రామారావు అలాగే కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు గుంటూరు జిల్లా పరిషత్ సీఈవో వీర్ల జ్యోతి బోస్, ఆంధ్రా కోకో అసోసియేషన్ అధ్యక్షులు మడక ప్రసాద్, వివిధ రంగాల స్థానిక ప్రముఖులు మత్తి శ్రీ కాంత్, జోగ బాలకృష్ణ యాదవ్, కొలుసు సతీష్ కుమార్ యాదవ్, జొన్నలగడ్డ రమేష్ బాబు యాదవ్,పల్లపోతు రంగారావు యాదవ్, బొమ్మను బోయిన బాలాజీ యాదవ్, మెరుగుమాల ఫణి యాదవ్,వల్లం గంగరాజు యాదవ్, కోలుసు నాగరాజా యాదవ్,జోగ సూర్యప్రకాష్ రావు, లోయ శివాజీ యాదవ్, ఆర్ వి ఎల్ నరసింహారావు, జాజుల శ్రీనివాస రావు యాదవ్, నాలి రవిబాబు యాదవ్, మసి ముక్కురాం బాబు యాదవ్, గోరిపర్తి హరి నారాయణ యాదవ్, గోరిపర్తి దుర్గారావుడ నాగలక్ష్మి లు, మచిలీపట్నం పుట్టి బ్రహ్మం యాదవ్, గుమ్మడి జాన్ మాన్యుల్ & శైలజ , మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయ సిబ్బంది మత్తే నాగరాజు, పోతల రవీంద్ర, శివమణి, చేబ్రోలు సుధీర్, చేబ్రోలు ప్రకాష్ తదితరులు, కుటుంబ సభ్యులు వీర్ల వెంకటేశ్వరరావు, నల్లి బోయిన రవికుమార్, వీర్ల బ్రహ్మం, వీర్ల నాగరాజు, వీర్ల శ్రీరామ్ యాదవ్, వీర్ల వెంకటేశ్వరావు, వీర్ల వేణుగోపాల్, వీర్ల వాసుదేవరావు యాదవ్, వీర్ల శ్రీనివాసరావు, వీర్ల సత్యం, వీర్ల పిచ్చయ్య, వీర్ల చంటి, వీర్ల దేవరయ్య, వీర్ల అగ్గి రామయ్య, వీర్ల కృష్ణ, వీర్ల సాంబయ్య, వీర్ల కృష్ణ కిషోర్, వీర్ల రాజేష్, వీర్ల కృష్ణమూర్తి, వీర్ల వడ్డీకాసులు, వీర్ల శిలువరాజు యాదవ్, కొలుసు చరణ్ బాబు, కొలుసు చలపతి, తలారి శ్రీరామ్ & శిరీష (సాఫ్టవేర్ ), జోగ నాగ కృష్ణకిషోర్, పెద్దిబోయిన వెంకట సత్యనారాయణ, డొక్కు వెంకట నవీన్ కుమార్, వివిధ పార్టీల నాయకులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188